## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :125 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, శుక్రవారం.28.03.2025 పేజీలు :8, వెల : రూ.4


## 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం

### నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం: చంద్రబాబు

పోలవరం,పలనాడు జ్యోతి : టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో పోలవరం నిర్వాసితులకు రూ.4,311 కోట్లు చెల్లించామని అన్నారు. కానీ, వైసీపీ ప్రభుత్వం నిర్వాసితులకు రూ.10 లక్షల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి.. పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు.. పోలవరం ప్రాజెక్ట్ పనులను ఆయన నేడు పరిశీలించారు.. అమరావతి నుంచి నేరుగా పోలవరం చేరుకున్న ఆయన ముందుగా ఏరియల్ సర్వే ద్వారా ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు. అనంతరం పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. ఇక, గత కొన్నేళ్లగా ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోలవరం నిర్వాసితులు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. పోలవరం ప్రాజెక్ట్ కోసం నిర్వాసితులు వేల ఎకరాల్లో భూములు త్యాగం చేశారని గుర్తు చేశారు. భూములు ఇచ్చినోళ్లను గత ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఫైర్ అయ్యారు.

నిర్వాసితులను చూస్తే తనకు బాధేస్తోందని.. వరదలు వచ్చినా గత ప్రభుత్వం ఇటు వైపు కూడా చూసిన దాఖలాలు లేవన్నారు. నిర్వాసితులను ఆదుకున్న ప్రభుత్వం తమదేనని అన్నారు. 2019లో టీడీపీ అధికారంలో కొనసాగి ఉంటే.. 2020లోనే పోలవరం పూర్తయ్యేది తెలిపారు. ఎప్పుడో పూర్తి కావాల్సి ప్రాజెక్టును జగన్ సర్కార్ మరుగును పడేసిందని.. ఇప్పుడు ప్రాజెక్ట్ ఆలస్యమై.. ఖర్చు కూడా విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు.

ఎప్పుడో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టును జగన్ పక్కన పెట్టారు. ఈ ప్రాజెక్టు సొమ్మును ఇతర పథకాలకు మళ్లించారు.

రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత మా ప్రభుత్వానిది. పోలవరంలో నీళ్లు వదిలే ముందే.. 2027 నవంబర్ నాటికి పునరావాసం



పూర్తిచేస్తాం. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటాం. నిర్మాణంలో ఆలస్యం వల్ల హైడల్ ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగింది. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తిచేస్తాం. మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చింది.. సకాలంలో ప్రాజెక్టును పూర్తిచేసుకుందాం" అని చంద్రబాబు అన్నారు.

2014-2019 మధ్య మొత్తం 33 సార్లు ప్రాజెక్ట్‌ను సందర్శించానని అన్నారు. పోలవరం నిధులను గత సర్కార్ యథేచ్ఛగా దారి మళ్లించిందని ఆరోపించారు. 2027 నాటికి పునరావాసం పూర్తి చేస్తామని.. నిర్వాసితులకు పరిహారం ఇచ్చాకే ప్రాజెక్ట్ నుంచి నీళ్లు వదుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా అధికారులు ప్రతి ఒక్కరికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వేదిక పైనుంచే ఆదేశాలు జారీ చేశారు. తమ ప్రభుత్వం వచ్చిందని.. అందరికీ న్యాయం చేస్తుందని చంద్రబాబు అన్నారు.

## హైకోర్టులో విడుదల రజినీకి లభించని ఊరట

అమరావతి, పలనాడు జ్యోతి : వైసీపీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని అవినీతి ఆరోపణల కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గురువారం నాడు విచారణను వాయిదా వేసింది. ఈ కేసు ప్రస్తుతం రాజకీయంగా, న్యాయపరంగా ఆసక్తికరంగా మారింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని నిరాకరించడంతో, ఈ కేసుపై మరింత ఉత్కంఠ నెలకొంది.

హైకోర్టు కీలక ఆదేశాలు

విడదల రజని వేసిన అప్లికేషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, ఏసీబీ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో ఏసీబీ రిపోర్ట్, విచారణ ఆధారంగా రజని బెయిల్ అభ్యర్థనపై కోర్టు తుది నిర్ణయం తీసుకోనుంది. మాజీ మంత్రి విడదల రజని, సస్పెండ్ అయిన ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, మరికొందరిపై ఏసీబీ అవినీతి ఆరోపణల కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలు వెలుగు చూశాయి. వీరు అధికారాన్ని దుర్వినియోగం చేసి బలవంతపు వసూళ్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2024 ప్రారంభంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో పాలనాడు జిల్లాలోని శ్రీ లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్స్ యజమానుల నుంచి రూ. 2.2 కోట్లు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో విడదల రజనిని ప్రధాన నిందితురాలిగా పేర్కొన్నారు. ఆమె మరిది విడదల గోపి, వ్యక్తిగత సహాయకుడు దొడ్డ రామకృష్ణ, సస్పెండ్ అయిన ఐపీఎస్ అధికారి పల్లె జాషువా లను కూడా నిందితులుగా చేర్చారు.

రాజకీయ కక్షల ఆరోపణలు

ఈ కేసుపై విడదల రజని స్పందిస్తూ ఇది పూర్తిగా రాజకీయ కక్షతో ప్రేరేపితమైన కేసు అని పేర్కొన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీ వీడిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వైరుధ్య భావంతోనే ఈ కేసును సృష్టించారని ఆమె ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న



టీడీపీ ప్రభుత్వం, వైసీపీ నేతలపై ఇలాంటి తప్పుడు కేసులు బనాయించడానికి ప్రయత్నిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ కేసు మొత్తం స్టోన్ క్రషింగ్ కంపెనీ యజమానుల ఫిర్యాదు ఆధారంగా నమోదైంది. ఈ ఫిర్యాదు ఆధారంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ విచారణ జరిపింది. నల్లపనేని చలపతి రావు ఫిర్యాదు మేరకు మాజీ మంత్రి రజని రూ. 2 కోట్లు లంచం తీసుకున్నారని జాషువా, విడదల గోపి ఒక్కొక్కరు రూ. 10 లక్షలు వసూలు చేశారని స్టోన్ క్రషింగ్ కంపెనీ కార్యకలాపాలు కొనసాగించాలంటే మొత్తం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని

ఏసీబీ దర్యాప్తు

ఏసీబీ నివేదిక ప్రకారం విడదల రజని, జాషువా కులమతాలను దాటి కలిసి పని చేసి భారీ అవినీతికి పాల్పడ్డారు. ఏసీబీ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు 7, 7A, ఐపీఎస్ సెక్షన్లు 384, 120B కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి 2024 డిసెంబర్ 3న విజిలెన్స్ నివేదిక సమర్పించడంతో, ఈ కేసు ప్రజాస్వామ్య రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హైకోర్టు ఏప్రిల్ 2న ఈ కేసుపై తుది నిర్ణయం తీసుకోనుంది.

## కక్ష సాధింపు చేస్తే ఎప్పుడో కెసిఆర్ కుటుంబం జైలులో ఉండేది : రేవంత్ రెడ్డి

హైదరాబాద్, పలనాడు జ్యోతి : తాను కూడా కక్ష సాధింపులకు పాల్పడితే కెటిఆర్ ఎప్పుడో జైలు వెళ్లేవారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.. అందర్ని కలుపుకుని ముందుకు సాగాలనే తన అభిమతమని, అందుకే విపక్ష సహకారాన్ని పదపదే కోరుతున్నానని అన్నారు.. బడ్జెట్ ఆమోద తీర్మానంపై ఆయన మాట్లాడుతూ, గతంలో తనపై జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. కొన్ని వ్యక్తులు సలహాలు, సూచనలు ఇవ్వడానికే సిద్ధంగా ఉంటారని, కానీ వాటిని పాటించాల్సిన బాధ్యతను అనుసరించరని విమర్శించారు. తనపై రాజకీయ కక్ష సాధింపుతో వ్యవహరించారని, అందువల్లే చంచల్‌గూడ జైల్లో అత్యంత కఠినమైన నక్సలైట్ సెల్‌లో 16 రోజులు ఉంచారని తెలిపారు. జైల్లో ఉన్న సమయంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, సెల్‌లో ట్యూబ్‌లైట్ సరిగా పనిచేయక పోవడంతో అక్కడ బల్లులు, పురుగులు వేధించేవని వివరించారు.

లైట్ ఆపాలని కోరినప్పటికీ పై నుంచి ఆదేశాలొచ్చాయని తిరస్కరించారని చెప్పారు.ఆ కఠిన పరిస్థితులను అధిగమించి, పరిపాలనను కోపం ప్రదర్శించకుండా ముందుకు తీసుకెళ్తున్నానని తెలిపారు. తన ప్రమాణం స్వీకరించిన రోజు ఆసుపత్రిలో చేర్చాడు దేవుడు.. తన బిడ్డ లగ్గానికి కూడా అభ్యంతరం తెలిపారని గుర్తు చేశారు. కండిషన్ బెయిల్ మీద విడుదలై వచ్చానని, కానీ రాజకీయ కక్ష సాధింపులో తాను ఎప్పుడూ దిగజారలేదని స్పష్టంగా చెప్పారు.

గత ప్రభుత్వం తన కుటుంబంపై ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసని, తాను కక్ష సాధించాలనుకుంటే వారి కుటుంబం మొత్తం జైలులో ఉండేదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ కుటుంబం కోసం జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీ కూడా నెరవేరలేదని ఎద్దేవా చేశారు. తనను కించపరిచేందుకు, తనపై బూతులు మాట్లాడించేందుకు కొన్ని వ్యక్తులను ఉపయోగించినా, తాను మౌనంగా ఉండిపోయానని సీఎం తెలిపారు.

విచక్షణాధికారం ఉపయోగిస్తే

ముఖ్యమంత్రి విచక్షణాధికారులు ఉపయోగిస్తే మీరు ఒక్కరైనా బయట ఉండేవారా..? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఏకమొత్తంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామన్నారని, ఎన్నిలయ్యాక రుణమాఫీకి ఐదేళ్ల సమయం పట్టిందని మండిపడ్డారు రేవంత్ రెడ్డి. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి.. నాలుగేళ్లు చేయలేదన్నారు. పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు 16,908 కోట్లు రుణమాఫీ చేశారు. మేం 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్లు రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. రైతుబంధు ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకొని వారు పారిపోయారని, వారు ఎగ్గొట్టిన డబ్బును తాను సీఎం అయ్యాక చెల్లించాను అని ఆయన పేర్కొన్నారు. మొదటి విడత రూ.7625 కోట్లు నేను చెల్లించా అని తెలిపారు.

మేం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా పథకం కింద రూ.12 వేల కోట్లు చెల్లించామన్నారు. వాళ్లు వరి పండించి రూ.4500కు అమ్మకున్నారని, పేద రైతులకు మాత్రం వరేస్తే ఉరే అని ప్రచారం చేశారన్నారు. మేం వరి వేయమని చెప్పి, బోనస్ కూడా ఇచ్చామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉచిత కరెంట్ కనిపెట్టిందే కాంగ్రెస్ అని, మీరు పదేళ్లు చేయలేని పనులు పది నెలల్లో చేసి చూపామని కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వారి హయాంలో అకాల వర్షాలకు ఏనాడు నష్టపరిహారం ఇవ్వలేదని, మేం నష్టపరిహారం చెల్లించామన్నారు. కష్టపడి పనిచేస్తున్నానని ప్రతిపక్ష



నాయకుడు చెప్పొచ్చు కదా అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి నాలుగు రకాలుగా అప్పు చేసుకునే అవకాశం ఉంటుందని, మూడు రకాల అప్పులు కలిపి తెలంగాణ ఏర్పడే నాటికి 90 వేల 160 కోట్ల అప్పు ఉండేదన్నారు. 1 డిసెంబర్ 2023 నాటి అప్పు రూ. 6,69,257 కోట్లు అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

మీరంతా జైలుకు పోవడం ఖాయం

మీరు కట్టిన ప్రాజెక్టులు కూలిపోయినా నీళ్లు ఇవ్వడానికి ఉందని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి నీరు తీసుకోకపోయినా పంటలు పండించాం అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలను తప్పుదారి పట్టించకండని, లగచర్లలో జరిగిందంటున్నారు.. మరి ఆనాడు మల్లన్నసాగర్‌లో జరిగింది ఏంటి అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మీ ఫాంహౌజ్‌కు నీరు తీసుకెళ్లారా లేదా.. ప్రాజెక్టులు కట్టిందే మీ ఫామ్‌హౌజ్‌ల కోసం అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రాజెక్ట్‌ల దగ్గర ఎవరికి ఫాంహౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ వేద్దామా.? అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. దుర్మార్గమైన ఆలోచన మీకు ఉంటుంది.. మాకెందుకు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భూమి కోల్పోయినప్పుడు రైతులకు బాధ ఉంటుంది.. లగచర్లలో అసైన్డ్ భూములకు కూడా 20 లక్షలు ఇచ్చాం అని రేవంత్ రెడ్డి తెలిపారు.

అధికారులను చంపండి అని మీ మాజీ ఎమ్మెల్యే చెప్పింది పబ్లిక్ డొమైన్‌లో ఉందని, కేటీఆర్, హరీష్ చూసుకుంటారని మీ మాజీ ఎమ్మెల్యే అన్నారని రేవంత్ పేర్కొన్నారు. మీరు అత్యంత అవినీతి చేసిన ప్రాజెక్ట్ మీద కమిషన్ విచారణ జరుగుతోందని, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ నివేదిక ఇచ్చిందన్నారు. తొందర్లోనే వీరు జైలుకు వెళ్తారు.. వచ్చే సభలో కాళేశ్వరం విచారణ నివేదికపై చర్చ పెడదాం అని ఆయన అన్నారు. టెండర్ ప్రక్రియలోనే వీళ్లు జైలుకు పోతారని రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులు రీడిజైన్ చేశారన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే కేసీఆర్‌ను కామారెడ్డిలో ప్రజలు ఓడించారన్నారు. నేను ఓడిపోయినా.. నిన్ను కూడా ఓడిస్తా అని కేసీఆర్‌కు అప్పుడే చెప్పానన్నారు సీఎం రేవంత్. ఏడాదిలో 2 లక్షల కోట్ల పెట్టుబడి తీసుకొచ్చానన్నారు. ఇది నా సమర్థత అని ఆయన రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్ గుంటూరులో చదివిన తెలివితేటలు ఇక్కడ చూపాలనుకుంటున్నాడు అంటూ సీఎం విమర్శనాస్త్రాలు సంధించారు.

## ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్‌న్యూస్.. ఆ నిధులు విడుదల

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 క్రింద ఏపీలోని సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ మేరకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గురువారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపురేఖలు మారుస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఇటీవల న్యూఢిల్లీ పర్యటనలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి సూర్యలంక బీచ్‌కు నిధులు ఇవ్వమని మంత్రి కందుల దుర్గేష్ కోరారు.

సరికొత్త హంగులతో సూర్యలంక ప్రాజెక్టు: మంత్రి కందుల దుర్గేష్

ఇప్పటికే సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం, పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలు కేంద్రానికి మంత్రి కందుల దుర్గేష్ పంపించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకొని నిధులు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు మంత్రి కందుల దుర్గేష్



ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే సూర్యలంక ప్రాజెక్టు పట్టాలెక్కనుందని, సరికొత్త హంగులతో పర్యాటకులకు దర్శనమివ్వబోతుందని తెలిపారు. సూర్యలంక బీచ్‌లో మౌలిక వసతులు కల్పించి పరిశుభ్ర బీచ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పర్యాటక ప్రగతికి కృషి చేస్తున్న టూరిజం సెక్రటరీ అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటకశాఖ అధికారులను మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు.

## మంత్రి నారా లోకేశ్ చొరవ - గుండె తరలించేందుకు ప్రత్యేక విమానం, గ్రీన్ ఛానల్

అమరావతి, పలనాడు జ్యోతి : మంత్రి నారా లోకేశ్ చొరవతో ఒకరికి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం జరగనుంది. గుంటూరు రమేష్ హాస్పిటల్స్లో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ అనే మహిళకి బ్రెయిన్ డెడ్ అయ్యింది. దీంతో ఆమె కుటుంబసభ్యులు అవయవదానం చేయడానికి ముందుకొచ్చారు. వెంటనే ఆసుపత్రి వైద్యులు అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణదానం చేసే అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేశ్ను కోరారు. తక్షణమే స్పందించిన మంత్రి సొంత ఖర్చుతో గుండె తరలింపునకు అవసరమైన ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. తిరుపతిలోని ఆస్పత్రికి గుండె చేరే వరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసేలా సంబంధిత యంత్రాంగంతో మాట్లాడారు. రాత్రి 7 గంటలకు గ్రీన్ ఛానెల్ ద్వారా గుంటూరు రమేష్ ఆస్పత్రి సిబ్బంది గుండెను



తరలించనున్నారు. మంత్రి నారా లోకేశ్కు ఆయా కుటుంబసభ్యులు, రమేష్ హాస్పటల్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల జీవితాల్లో ఆర్టీసీకి ప్రత్యేకమైన స్థానం ఉంది : మంత్రి కొల్లు రవీంద్ర

కృష్ణా :పలనాడు జ్యోతి: మచిలీపట్నం ఆర్టీసీ డిపోలో జిల్లా డిస్పెన్సరీ నూతన భవనాన్ని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు , ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు తో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర గురువారం ప్రారంభించారు. డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన సదుపాయాలను అధికారులతో కలిసి పరిశీలించారు. మచిలీపట్నం నుండి రేపల్లె, బాపట్ల, చీరాల మీదుగా ఒంగోలు బస్సు సర్వీసులను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఆర్టీసీ సిబ్బంది కోసం నూతన డిస్పెన్సరీ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ చైర్మన్ గా తొలి అధికారిక సమావేశంలోనే ఇలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం అభినందనీయం. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఆర్టీసీని కాపాడుకుంటూ, అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమించే కార్మికుల సేవలు ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. 50వేల ఉద్యోగులు, 8వేల మంది ఒప్పంద ఉద్యోగులతో అతిపెద్ద వ్యవస్థగా నిలిచింది. పేదలకు ఆర్టీసీ అందించే సేవలు ఎప్పటికీ మరచిపోలేం. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు ఆర్టీసీ సేవలు చిరస్మరణీయం. ప్రైవేటు ట్రావెల్స్ రవాణా వ్యవస్థ మొత్తాన్ని చాలెంజ్ గా



మార్చిన నేపథ్యంలో ఆర్టీసీ కూడా అదే స్థాయిలో అడుగులు వేయాలి. ప్పటికే కార్గోను ప్రారంభించడం ద్వారా ఆదాయం పెరిగింది.

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ కొట్టివేత

విజయవాడ :పలనాడు జ్యోతి: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సీఐడీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సీఐడీ కోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై మంగళవారం ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. వంశీకి బెయిల్ ఇవ్వొద్దని బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని సీఐడీ తన వాదనలు వినిపించింది. వంశీ అనారోగ్యంతో బాధపడుతున్నారని, మానవతా కోణంలో బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ



క్రమంలో తీర్పును రిజర్వ్ చేసిన జడ్జి కాసేపటి క్రితం తీర్పును వెలువరించారు. వంశీ బెయిల్ పిటిషన్ ను కొట్టివేశారు. వంశీతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కూడా తిరస్కరించారు.

# హిందూ ధర్మంపై మాట్లాడే హక్కు పవన్‌కు లేదు: జగన్

అమరావతి, పలనాడు జ్యోతి : హిందూ ధర్మం, ఆలయాల పరిరక్షణపై మాట్లాడే హక్కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు లేదని మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. కశీనాయన క్షేత్రాన్ని కూల్చేస్తుంటే పవన్ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఎక్స్‌లో మండిపడ్డారు. ఆలయాల పట్ల తమకు ఉన్న చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాశీనాయన ఆలయాన్ని కూటమి ప్రభుత్వం కూలుస్తోంది. ఆ ఆలయ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని వైఎస్ జగన్ పేర్కొన్నారు.



ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో

దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా?" కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ జగన్ ప్రశ్నించారు. "అటవీ ప్రాంతంలో ఉన్న కాశీనాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేత, వాటి తొలగింపుపై ఆగస్టు7, 2023న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చినా, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా?

మా పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఒక్క చర్య తీసుకోలేదు

అదే నెల ఆగస్టు 18, 2023న అప్పటి కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ కి ముఖ్యమంత్రి హెూదాలో నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్రం ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని, ఆ క్షేత్రానికి రిజర్వ్ చేయాలని, దీనికోసం ఎలాంటి పరిహారం కోరినా, ఎలాంటి ఆంక్షలను విధించినా తు.చ.తప్పక పాటిస్తామని లేఖలో చాలా స్పష్టంగా చెప్పాం. మా ప్రయత్నాలతో కేంద్రం తన చర్యలను నిలుపుదల చేసింది. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్యకూడా తీసుకోలేదు.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు.. పలు చోట్ల ఉద్రిక్తత

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీలో వివిధ కారణాలతో ఖాళీ అయిన స్థానిక సంస్థల స్థానాలకు గురువారం ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది.



చిత్తూరు జిల్లా: కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిస్తోంది.

పశ్చిమగోదావరి జిల్లా.. అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

తూర్పుగోదావరి జిల్లా: బిక్కవోలు మండలం బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. ఏపీలోనే తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ గెలిచారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తేతలి సుమను అభినందించారు.

కడప జిల్లా: ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైసీపీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ చైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు.

అనకాపల్లి జిల్లా: సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న చొక్కాకుల గోవింద్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. దానికి ఈ రోజు ఎన్నిక జరుగుతోంది. దీంతో ఎంపీటీసీలు జనసేన అభ్యర్థి మామిడి లక్ష్మిని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు.

ఎన్టీఆర్ జిల్లా: నందిగామ మండల ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైసీపీ 13 గెలిపొందగా టీడీపీ ఒకరు గెలుపొందారు. వైసీపీ నుండి ఒకరు టీడీపీలోకి చేరారు. దీంతో ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు, వైసీపీకి 12 మంది సభ్యులు ఉన్నారు. ఇక్కడ ఎన్నికపై ఉత్కంఠత నెలకొంది.

ఏలూరు జిల్లా: కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

# పిఠాపురంపై పవన్ కల్యాణ్ రివ్యూ.. కీలక సూచనలు

**పిఠాపురం అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్..**
**పిఠాపురంలో పర్యటించిన డిప్యూటీ సీఎం పేషి అధికారులు..**
**పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అధికారులతో ప్రత్యేకంగా భేటీ..**
**ఇక,పై ప్రతీ వారం రివ్యూ చేస్తానన్న పవన్ కల్యాణ్..**



అమరావతి, పలనాడు జ్యోతి : పిఠాపురం అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఇకపై వరుసగా సమీక్షలు నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు.. పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ సీఎం పేషి అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అధికారులతో ఈ రోజు నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు పవన్. అధికారులతో రివ్యూలో కీలక సూచలను చేశారు.. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని ఆదేశించారు.. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా పోలీస్ శాఖ చులకన అవుతోందన్న ఆయన.. ప్రతివారం పిఠాపురం అభివృద్ధిపై సమీక్ష చేస్తానని తెలిపారు.

అధికారులు క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలని సూచించారు డిప్యూటీ సీఎం పవన్.. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ఆయన.. వేసవిలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండ కూడదు.. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశాను.. పిఠాపురం– ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగాం.. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.. ఇక, ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాం.. 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాం.. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సీహెచ్‌సీ నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాం.. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయని సమీక్ష సమావేశంలో వెల్లడించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

# అలా అయితే రాజకీయాలకు గుడ్ బై

హైదరాబాద్, పలనాడు జ్యోతి : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడి వేడిగా జరుగుతున్నాయి. ఆ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. సిరిసిల్ల, కొడంగల్.. ఏ నియోజకవర్గానికైనా వెళ్తామంటూ ఛాయస్ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ వదిలేశారు. ఏ గ్రామంలోనైనా 100 శాతం రైతు బంధు పూర్తయిందని నిరూపిస్తారా? అంటూ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. నిరూపిస్తే రాజకీయల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ స్పష్టం చేశారు రైతుబంధు ఆపిందే కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పైగా తమపై ఆరోపణలు గుప్పిస్తున్నారంటూ అధికార పక్ష నేతలపై మండిపడ్డారు. అప్పులు పుట్టడం లేదంటూనే భారీగా అప్పులు చేస్తున్నారంటూ రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ చురకలంటించారు. కొత్త టెండర్లకు డబ్బులున్నాయి కానీ.. గ్యారంటీల అమలుకు మాత్రం నగదు లేదా? అని రేవంత్ ప్రభుత్వాన్ని సభ సాక్షిగా నిలదీశారు.రేవంత్ రెడ్డి ఎందుకు జైలుకు వెళ్లారని కేటీఆర్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంపై డ్రోన్ ఎగరేస్తే ఊరుకుంటారా? అని సందేహం వ్యక్తం చేశారు. కుటుంబాలు మీకే ఉంటాయా? మాకు ఉండవా? అని ప్రభుత్వంలోని పెద్దలను కేటీఆర్ నిలదీశారు. ఒకరిని జైలుకు పంపే అధికారం ముఖ్యమంత్రికి ఉండదని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు. నేరాలు నిర్ధారించేది, జైలుకు పంపేది కోర్టులు మాత్రమేని ఈ సందర్భంగా కేటీఆర్ సభలో స్పష్టం చేశారు. ఓ వైపు కక్ష సాధింపులు లేవంటున్నారు.. అయినా తమ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పలు పథకాలను ఎందుకు ఆపారని ప్రభుత్వాన్ని బల్లగుద్ది మరి కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజలు వీళ్లను గోల్డ్ అనుకున్నారని.. కానీ వీళ్లు రోల్డ్ గోల్డ్ అంటూ కాంగ్రెస్ నేతలను కేటీఆర్ వ్యంగ్యాంగా విమర్శించారు. ఫార్మా సిటీపై ప్రజల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు.రైతులకు పెట్టుబడి సాయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా రైతులందరికి పెట్టుబడి సాయం చేశామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఈ సాయం అందరికి అందలేదంటూ ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో కానీ.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో కానీ పర్యటిద్దాం. ఈ రెండు నియోజకవర్గాల్లో రైతులకు రైతు బంధు సాయం నగదు అందినట్లు రుజువు అయితే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.మరోవైపు ఎన్నికల సందర్భంగా పలు హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని అమలు చేయడం లేదంటూ అధికార కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అన్ని పథకాలు వల్ల ప్రజలు లబ్ధి పొందుతున్నారన్నారు. అలాగే గత బీఆర్ఎస్ పాలనలో రూ. లక్షల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో స్పందించారు. ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.



# బంగ్లా తాత్కాలిక అధినేతకు ప్రధాని మోదీ లేఖ..

బంగ్లాదేశ్,పలనాడు జ్యోతి : షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. అందులో ఏముందంటే.



భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం–బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఇంకా ఆ లేఖలో ఏముందంటే, "బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకు, బంగ్లాదేశ్ ప్రజలకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది. ఇది బహుళ విధాలుగా వృద్ధి చెంది మన ప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలను కలిగించింది. శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ఉమ్మడి ప్రయోజనాలు, ఆందోళనలు పరస్పరం భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు మేం కట్టుబడి ఉన్నాం" అని రాశారు.

ఇండియాతో మైత్రికి బంగ్లా తహతహ..

షేక్ హసీనా బంగ్లాదేశ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పటి నుంచి ఆ దేశంలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగాయి. ఈ దాడులను భారత్ ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ఆందోళనలు వ్యక్తంచేస్తుండటంతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పలుచబడ్డాయి. అయినప్పటికీ భారత్– బంగ్లా మైత్రిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే బంగ్లాదేశ్ విదేశాంగశాఖ సలహాదారు ఏప్రిల్ 3–4 మధ్య థాయ్‌లాండ్‌లో జరగనున్న ఏడు దేశాల 'బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్‌స్టెక్) సమావేశంలో మోదీతో యూనస్ ద్వైపాక్షిక భేటీ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ

అమరావతి, పలనాడు జ్యోతి : టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, బిల్ గేట్స్ ఫౌండేషన్‌కు మధ్య కీలక ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఈ ఒప్పందాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ఒప్పందాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రభు త్వం తాజాగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, బిల్ గేట్స్ ఫౌండేషన్ సభ్యులు ఉంటారు. ఈ సహకారం ద్వారా పలు కీలక రంగాల్లో ప్రగతి సాధించడం లక్ష్యం. ముఖ్యంగా సుపరిపాలన, వ్యవసాయం, ఆరోగ్యరంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం, జీవన ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలపై ఈ ఒప్పందం ప్రభావం చూపనుంది.



ఢిల్లీలో చంద్రబాబు – బిల్ గేట్స్ భేటీ

ఇటీవల, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో బిల్ గేట్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక చర్చలు జరిగాయి. ముఖ్యంగా సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం, ఆరోగ్యరంగాల్లో ప్రగతి సాధించేందుకు వీలుగా బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో అనుసంధానం చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు హయాంలో మైక్రోసాఫ్ట్‌తో పాటు పలు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో ఏపీకి టెక్నాలజీ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని ప్రయత్నాలు జరిగాయి. అదే దారిలో గేట్స్ ఫౌండేషన్‌తో ఒప్పందం కుదరడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనేక ప్రయోజనాలు ఉండనున్నాయి. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశాలు మెరుగుపడతాయి.

టాస్క్ ఫోర్స్ కార్యాచరణ ఏమిటి?

ఈ టాస్క్ ఫోర్స్ ముఖ్యంగా గేట్స్ ఫౌండేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తగా వ్యవహరిస్తుంది. ఒప్పందం ద్వారా తీసుకురాబోయే కొత్త కార్యక్రమాలను సమీక్షించడం, వాటి అమలు తీరు పరిశీలించడం, అవసరమైన మార్పులను సూచించడం వంటి బాధ్యతలు ఈ బృందానికి అప్పగించనున్నారు. ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తేనున్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు వీలు కలుగుతుంది.

సాంకేతికతతో మెరుగైన భవిష్యత్తు

ఈ ఒప్పందంతో ఏపీ స్మార్ట్ టెక్నాలజీ హబ్‌గా మారే అవకాశాలు ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది మేలైన అవకాశమని పరిశీలకులు భావిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రానికి అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలకంగా మారనుంది. ఈ టాస్క్ ఫోర్స్ రూపంలో రాష్ట్రాభివృద్ధికి మద్దతుగా బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం పని చేయనున్నది. దీంతో వ్యవసాయం, ఆరోగ్యరంగాల్లో పెద్ద ఎత్తున మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ఏపీలో వచ్చే మూడు రోజులు వర్ష సూచనలు

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ లో రాబోయే మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ పరిస్థితులు ప్రాంతాలవారీగా మారుతూ ఉంటాయని సూచనలు ఇచ్చింది విపత్తుల నిర్వహణ సంస్థ. వచ్చే 3 రోజుల్లో ఈ ప్రాంతాల్లో వడగాలులు ఉండనున్నాయి. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉన్న నిన్నటి ఉత్తర–దక్షిణ ద్రోణి ఇప్పుడు ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర కేరళ వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్నది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం లో ఈరోజు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు కూడా సంభవించవచ్చు.?రేపు, ఎల్లుండి: పొడి వాతావరణం కొనసాగుతుంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.?



దక్షిణ కోస్తా ఆంధ్ర

పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు ధోరణి 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా ఉండే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణముగా కంటే 3 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

వడగాలుల హెచ్చరిక

వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తగినంత నీరు త్రాగి, డీహైడ్రేషన్‌ను నివారించండి. అవసరమైతే మాత్రమే బయటకు వెళ్లండి, ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో. పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. దయచేసి తాజా వాతావరణ సమాచారాన్ని స్థానిక వాతావరణ శాఖ లేదా అధికారిక వార్తా మాధ్యమాల ద్వారా తెలుసుకోండి, ఎందుకంటే వాతావరణ పరిస్థితులు మారుతుండవచ్చు. ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండకండి. వీలైనంత వరకు ఇంట్లో ఉండండి. ఇంట్లో విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయండి. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు ముందు జాగ్రత్తగా ఉండండి. డ్రైనేజ్ వ్యవస్థ దుర్వాసన వస్తే, దాన్ని వెంటనే శుభ్రం చేయించుకోండి. ఫ్లడ్ హెచ్చరికలుంటే అవసరమైన వస్తువులు సిద్ధం చేసుకోండి.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శుక్రవారం.28.03.2025

# పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చి 27: గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ గ్రామ పంచాయితీ ఉద్యోగులు మరియు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం పంచాయతీ కార్యదర్శి రత్నాకర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామపంచాయతీ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి కార్మికులు పనిచేస్తున్నా ప్రభుత్వం టెండర్ పేరుతో కార్మికులకు సర్వీస్ లేకుండా చేస్తుందని విమర్శించారు. ఐదు సంవత్సరాలు నుండి 30 సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ ఉన్న ప్రభుత్వాలు ముఖం చాటేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కూడా మీరు చేసే పని ఎవరు చేయలేరని పొగుడుతూనే గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణికొనసాగుతుందన్నారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ పథకాల సంక్షేమం అమలు చేయాలని డిమాండ్ చేశారు. టెండర్ విధానం రద్దు చేయడం ద్వారా కార్మికుల హక్కులను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా, మాదాసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మరణం పై సమగ్ర విచారణ జరపాలి



అమరావతి: మండల పరిధిలోని ధరణికోట మన్నా చర్చిలో పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పాస్టర్ ప్రభుదాస్ అత్యవసర సమావేశం నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. క్రైస్తవ సభకు వెళ్తున్న ప్రవీణ్ ప్రమాదవశాత్తు మరణించారా లేక ఎవరైనా కావాలని చేస్తారని అంశంపై ప్రభుత్వం విచారణ జరపాలని కోరారు. క్రైస్తవ సంఘం తరపున ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన చేశారు.

# కార్పెంటర్స్ డే వేడుకలు




అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 27: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతివృత్తుల సంక్షేమ సేవాసంఘం కార్యాలయంలో రాష్ట్ర కార్పెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు వేముల కన్న ప్రసాద్ పిలుపు మేరకుజిల్లాఅధ్యక్షులు దేవాదులసూర్యనారాయణ మూర్తిసంఘ సభ్యుల ఆధ్వర్యంలో కార్పెంటర్ డే కార్యక్రమాన్ని జెండాఆవిష్కరణ చేసారు, ఈసందర్భంగామాట్లాడుతూకార్పెంటర్ యొక్క కృషి కోసం కార్పెంటర్ సంఘం ఆవిర్భావం చెందిందని, ఆవిర్భావానికి సంఘ సభ్యులకు కృషి ఎంతో ఉందని,కార్పెంటర్ సమస్యలపై రాజీలేని పోరాటం రాష్ట్ర, జిల్లా సంఘం కృషి చేస్తున్నాయని, కార్పొరేట్ సంస్థలు వచ్చి కార్పెంటర్లకు పనిలో ఉపాధి లేకుండా చేస్తున్నాయని, టింబర్ డిపో వారు రెడీమేడ్ గుమ్మాలు కిటుకిలు తయారుచేసి అమ్ముట వలన ఉపాధి కోల్పోతున్నారని, వీటిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని, 50సంవత్సరాల నిండినకార్పెంటర్లకు పెన్షన్లు మంజూరు చేయాలని, ఆరోగ్యశ్రీలో కార్పెంటర్లకు ప్రమాదవశాత్తుమిషనరీలద్వారా కాలు చేతులు తెగిపోవడం వలన కార్పొరేట్ వైద్యం అందించాలని, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల బోర్డు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలోగున్నేపల్లి భీమశంకరం, పితాని బేబీ రావు, కొనుకు వెంకటేశ్వరరావు, కెతసోమేశ్వరరావు,సాధనాలరామకృష్ణ,కుసుమే నరసింహారాజు, తల్లోజు మల్లేశ్వరరావు, దంగేటి రామకృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టోల్ చార్జీల భారాన్ని తగ్గించండి

మంగళగిరి :పలనాడు జ్యోతి: కాజ టోల్గేట్ టాటా మ్యాజిక్ లకు నెలవారి పాసులు తొలగించి, ప్రతి ట్రిప్పుకు డబ్బులు చెల్లించే విధానం ప్రవేశపెట్టి, చార్జీలు పెంచడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని శ్రీ లక్ష్మీనరసింహ టాటా మ్యాజిక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గట్టెం నవీన్ కుమార్, నాయకులు అన్నారు. స్థానిక రాయల్ గ్యాస్ కంపెనీ రోడ్డులోని స్టాండ్ లో గురువారం నవీన్ కుమార్, నాయకులు మాట్లాడారు. నియోజకవర్గంలో సుమారు 200 కుటుంబాలు టాటా మ్యాజిక్ వాహనాలు నడుపుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు. 12 సంవత్సరాల నుంచి నెలకు 150 రూపాయలు టోల్ చార్జీలు చెల్లించే వాళ్లమన్నారు. గత ఏడాది నవంబర్ నుంచి నెలవారి విధానాన్ని రద్దు చేశారన్నారు. టోల్ ప్లాజా దాటిన ప్రతిసారి 80 రూపాయలు చెల్లించే విధానం ప్రవేశపెట్టారన్నారు. ఈఎంఐలు, ఇన్సూరెన్స్, టాక్స్ లు, వాహన రిపేర్లతోపాటు టోల్ చార్జీలు కూడా భారీగా పెంచడం వల్ల ఆర్థిక భారంతో వర్కర్ల జీవితాలు అగమ్యగోచరంగా మారాయన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ సమస్యను పరిష్కరించి, పాత విధానంలోనే టోల్ చార్జీలు వసూలు చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి హనుమంతరావు, యూనియన్ నాయకులు రాము, జి శ్రీను, రామకృష్ణ, వెనిగళ్ళ సాయికుమార్, ఎన్ ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎటపాక మండలం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణి



ఎటపాక, మార్చ్ 27, (పలనాడు జ్యోతి) అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం లో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ గారి ఆదేశాల మేరకు గ్రామంలో ఈరోజు మీటింగ్ పెట్టి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బూత్ ఇన్చార్జిల ,ముఖ్య నాయకులకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. రంపచోడవరం నియోజకవర్గం లో ఎటపాక మండలం 5405 మెంబర్షిప్పులతో రెండో స్థానంలో నిలిచిందని సభాముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, జిల్లా నాయకులు కిలారీ వెంకటేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు , జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల.శ్రీకాంత్ పాటి సంపత్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు నలజాల మధు, ఐటీడీపీ మండల చాంపియన్ బాచినేని శ్రీకాంత్, బాచినేని మల్లేశ్వరరావు , దుద్దుకూరి సతీష్ ,పురేటి వెంకటేశ్వరరావు, బలుసు సుబ్బారావు, నలజాల. శ్రీనివాస్, బానోత్ సక్రు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధుబాబు, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, దానే రాజు,చేకూరి . రమేష్ భానోత్ అశోక్, బానోత్ సేటియా, చేకూరి సత్యనారాయణ, చేకూరి.రామకృష్ణ, రెడ్డి బోయిన సాయిబాబు, సరిహద్దు వెంకన్న ఉండేటి వెంకన్న , చిదర గడ్డ ఏడుకొండలు, గుమ్మడి నరసింహారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, పేరాల వెంకన్న, దనిశెట్టి సత్యనారాయణ,నడిపి టి.వెంకన్న, ద్దుదుకూరు .నవీను లంకేపెల్లి.సత్యనారాయణ,లకమల్ల .వెంకటేశ్వర్లు, వలపర్ల. మహేష్,రాజేష్, సురేష్,గుమ్మడి.సాయికిరణ్,సురేష్, దుద్దుకురి రాము, పాలడుగు నవీన్, ముప్వ సందీప్, దాడి రామకృష్ణ, , రాసాల మధు, సద్దెనపు సత్యనారాయణ, సిలివేరి. నరేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి పదివేలు సహాయం



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 27 :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో విద్యుత్ నగర్ కు చెందిన చిక్కం కేశవరావు కాయగూరల వ్యాపారం నిమిత్తం బండి మీద వెళ్తూ ప్రమాదానికి గురి అయ్యి వెన్నెముకకు దెబ్బ తగలడం వల్ల నడుము కింద భాగం స్పర్శ కోల్పోయి పని చేయకుండా పోయింది దాత సహాయంతో కొంతకాలం కిమ్స్ హాస్పిటల్ ట్రీట్మెంట్ చేయించుకుని ఇంటికి వచ్చి దాతల సహాయంతో చిన్న గా ట్రీట్ మెంట్ చేసుకుంటు ఇంటి దగ్గరే మంచం మీద కదలకుండా ఉండడంవల్ల బాడీ అంతా పుండుపడింది తల్లి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతుంది. ఈ విషయం తెలిసిన సాయి సంజీవిని మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు జల్లి సుజాత, భాను రాజు సహాయార్థం పదివేల రూపాయలు సాయం చేసి, ఇంకా ట్రీట్మెంట్ కోసం రెడ్ క్రాస్ చైర్మన్ సహాయంతో గవర్నమెంట్ హాస్పిటల్ జాయిన్ చేసి కేశవరావుకి ఫిజియోథెరపీ, కొన్ని నెలలపాటు ట్రీట్మెంట్ చేయిస్తున్నారు ఈ కార్యక్రమంలో సాయి సంజీవిని వాకర్స్ క్లబ్ ట్రెజరర్ గుర్రాల అమల పాల్గొన్నారు.

# ఈ బీసీ క్రెడిట్ కార్డు 398 మంది హాజరు





అమరావతి పలనాడు జ్యోతి ఈబీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి మండల ప్రజా పరిషత్ అమరావతి కార్యాలయము నందు బ్యాంక్ మేనేజర్ల వారి క్రెడిట్ క్యాంపు గురువారం నిర్వహించారు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి మొత్తం సంఖ్య 524 ఉన్నారని ఎంపీడీవో పార్వతి తెలిపారు.వీరిలో క్రెడిట్ క్యాంపుకు 398 మంది హాజరయ్యారని ఆమె తెలిపారు.ఈ క్యాంపు లో అమరావతి మండల పరిధిలోని అన్ని సర్వీస్ బ్యాంకుల మేనేజర్లు హాజరు అయ్యారు.

# రేషన్ కార్డు "పరేషాన్ "

## ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు అనుసంధానం చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజలు

## రేషన్ కార్డు లేకపోయినా పేదలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి - ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం డిమాండ్...

పల్నాడుజ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డు మంజూరు చేయడం ప్రక్రియను వేగవంతం చేసిన ప్రజా పాలనలో అనేక సమస్యలు పై దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో అలాగే ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి చేయడంతో రేషన్ కార్డు లేని వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిపుచ్చుకోలేక ఆర్థికఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాల గ్యారంటీ విషయంలో ఇంకా అనేకమంది పేదలు రేషన్ కార్డు లేకుండా జీవిస్తున్నారు అలాగే నిరుద్యోగ యువతకు అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం కూడా రేషన్ కార్డు అనుసంధానం చేయడంతో రేషన్ కార్డు లేనినిరుద్యోగులునిరుత్సాహంలో ఉన్నారు ప్రభుత్వ పథకానికి అర్హత ఉన్న పేదలకు నిరుద్యోగులకు ఇండ్లు లేని వారికి స్థలం లేని వారికి దూరంగా రేషన్ కార్డ్ పరేషన్ గా మారిందని ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కనకం శ్రీమన్నారాయణ ఒక ప్రకటన ద్వారా తెలుపుతూఆవేదన వ్యక్తం చేశారు సంక్షేమ పథకాలకుఅర్హత ఉండి రేషన్ కార్డు లేని వారికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచే



ప్రభుత్వసంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలనివారు ప్రభుత్వాన్ని కోరారు

# పాల్ రాజు ఇంజినీరింగ్ చైర్మన్ ను సన్మాంచిన స్వామిజీ.

## దేవాలయం నిర్మాణానికి తమవంతు సహాయం.

ఎటపాక మార్చ్ 27,( పలనాడు జ్యోతి) భద్రాచలం సీతారామ చంద్రస్వామి పాదపద్మముల చెంత ఉష్ణ గుండాల వద్ద ఈ నెల 12 నుండి 23వ తేదీ వరకు అష్టలక్ష్మి యాగాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన సందర్భంగా లోక కళ్యాణార్థం నిర్వహించినటువంటి కార్యక్రమంలో శ్రీశ్రీ పీతాంబరం రఘునాథచార్య స్వామి ఆధ్వర్యంలో భక్తులందరికీ చక్కటి ఆరోగ్యం ఆయుష ఆర్థికం అన్ని విధాల సుభిక్షం కోసం చేసిన మహాయాగం ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహించిన స్వామీజీ మరియు యాగ కమిటీ సభ్యులు గాదె మాధవ రెడ్డి గారిని




స్వామీజీ పెరుమాళ్ శాంతినగర్ లో వారి గృహానికి వేంచేసిన పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి గారు వారిద్దరిని సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో అష్టలక్ష్మి దేవాలయానికి కూడా తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని దేవాలయం అతి త్వరలో నిర్మాణాన్ని స్వామీజీ చేపట్టాలని ఆకాంక్షించారు

# యువతి స్నేహ మిస్సింగ్ ను తక్షణం చేధించండి

## కైలాస కోన లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయండి
## పోలీస్ స్టేషన్లకు నూతన వాహనాలు కేటాయించండి
## జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
## ఎస్పీ కి ఎమ్మెల్యే ఆదిమూలం ఉగాది శుభాకాంక్షలు

సత్యవేడు పలనాడు జ్యోతి తమ సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలం, పాండూరు కు చెందిన ఎం.స్నేహ మిస్సింగ్ కేసును వెంటనే చేదించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. మహారాల స్నేహ (26) ఈ నెల 25వ తేదీ సూళ్లూరుపేట ఆసుపత్రికి వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేస్ నమోదయ్యింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకొని కేసును త్వరగా చేధించాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కేసు కు సంబంధించి ఇప్పటికే విచారణ ప్రారంభించామని, ప్రత్యేక బృందం ద్వారా చేదించే ప్రక్రియను ముమ్మరం చేశామని ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఎమ్మెల్యే ఆదిమూలం కు వివరించారు.అలాగే నారాయణవనం మండలం కైలాసనాథ కోన లో పర్యాటకుల తాకిడి రోజురోజుకు ఎక్కువవుతుందని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే యువకుల కట్టడికి పోలీస్ అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలని ఎస్పీని ఎమ్మెల్యే కోరారు. అలాగే తమ నియోజకవర్గంలోని ఏడు



మండలాలకు చెందిన పోలీస్ స్టేషన్ లలో పోలీస్ వాహనాలు (జీప్) లు దుస్థితికి చేరుకుందని, వాటి స్థానంలో కొత్త వాహనాలను కేటాయించాలని ఎస్పీని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎస్పీ పై రెండు అంశాలను పరిశీలించి తప్పక ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.అనంతరం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఎమ్మెల్యే ఆదిమూలం శాలువా కప్పి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# అచ్చంపేట ఎంపీపీ స్థానం తెలుగుదేశం పార్టీ కైవశం



అచ్చంపేట పలనాడు జ్యోతి అచ్చంపేట ఎంపిపి తెలుగుదేశం పార్టీ కైవశం.9 మంది ఎంపిటీసీ లు టిడిపి కండువా కప్పుకోవడంతో ఏకపక్షమైన ఎన్నిక.అచ్చంపేట ఎంపీడీవో మరియు ఎలక్షన్ అధికారి సమక్షంలో జరిగిన



ఎంపిపి ఎన్నిక ప్రక్రియ.భూక్యా స్వర్ణమ్మ భాయిని ఎంపిపి గాఎన్నుకున్నఎంపిటిసిలు.ఎంపిపిగా ఎన్నికైన స్వర్ణమ్మ భాయి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలి

# జిల్లా అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

గుంటూరు :పలనాడు జ్యోతి: జిల్లా సమగ్ర అభివృద్ధికి పలు లక్ష్యాలను నిర్దేశించుకుని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సిద్ధం చేసిన ప్రణాళికను బుధవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్ర స్థాయి కలెక్టర్ల సదస్సులో వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లక్ష్యాలను తెలియజేశారు. తయారీ రంగంలో ఐదువేల చిన్న, మధ్యతరహా, సూక్ష్మ స్థాయి పరిశ్రమలు స్థాపనకు కృషి చేస్తామని, రెండు మెగా పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తామని వివరించారు. పిఎం సూర్యఘర్ ద్వారా సోలార్ ద్వారా జిల్లాలో విద్యుత్ వినియోగం 3700 యూనిట్ల నుంచి 4200 మెగా యూనిట్లకు పెంచుతామన్నారు.

# క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ తో ఉద్యోగ అవకాశాలు...




క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 27. క్రోసూరు మండలం విప్పర్ల గ్రామం లోని ప్రభుత్వ కళాశాలలో బుధవారం ఉద్యోగ విజయోత్సవం, వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు నియామక పత్రాలు జిల్లా అధ్యాపకుల చేతులు మీద అందుజేశారు. పాలిటెక్నిక్ చదవడం వలన ఉద్యోగాలు సులువుగా లభిస్తాయని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత సెక్రటరీ కే.వీ రమణ బాబు, జి.ఏం సుధాకర్, కాలజీ ప్రిన్సిపాల్ రమాదేవి, శివారెడ్డి, అంజిరెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరాణిక సాంఘిక జానపద నాటికలను ప్రోత్సహించండి



అమరావతి: పలనాడు జ్యోతి: పౌరాణిక జానపద సాంఘిక నాటకాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వపరంగా ప్రత్యేకమైన సెక్టార్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రజానాట్యమండలిపల్నాడు జిల్లాప్రధానకార్యదర్శి బైరాపట్నంరామకృష్ణ కోరారు. గురువారం మండల కేంద్రమైన అమరావతిలోనే ఏపీ ప్రజానాట్య మండల కార్యాలయంలో ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రజానాట్యమంలి నీఅభివృద్ధిపరచాలనికార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కాలేజీల రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి



కావలి పలనాడు జ్యోతి :ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మానేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా కావలి ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంగళగిరి లోని వైష్ణవి కళ్యాణ మండపం లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 250 మంది వివిధ కాలేజీల కరస్పాండెంట్స్ హాజరై రాజ్ కుమార్ చౌదరి ని రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా ఎన్నుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ కాలేజీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన కరస్పాండెంట్లకు ధన్యవాదాలు తెలిపారు..

# కేజీవీబీ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం...



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 27. క్రోసూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ సి.హెచ్ ఇందిరా ప్రియదర్శిని తెలియజేశారు. మార్చి 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఈ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఈ విద్య సంవత్సరానికిగాను 6 తరగతి ప్రవేశాకు 40 సీట్లు.. అలాగే 11 తరగతి 40 సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు. అనాథలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు (డ్రాపౌట్స్), పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దారిద్య రేఖకు దిగువున (బీపీఎల్) ఉన్న కుటుంబాలకు చెందిన బాలికలు మాత్రమే ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. దరఖాస్తులు.

# బారాషాహీద్ దర్గా రంజాన్ ఏర్పాట్లకు అధికారులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి సమీక్ష సమావేశం



నెల్లూరు (పలనాడు జ్యోతి ) మార్చి 27 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నేటి ఉదయం బారాషాహీద్ దర్గాలో రంజాన్ పండుగ ఏర్పాట్లపై నెల్లూరు నగర కమీషనర్ సూర్యతేజ, ఐఏఎస్ నగర డిఎస్పీ తో మరియు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని ఈద్గాల వద్ద మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దేవస్థానాలు, మసీదు, చర్చులు వద్ద ఫ్లెక్సీలు వద్దు. ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతింటుంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కళాకారులని ఆదుకోవాలి



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 27. జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి బైర పట్నం రామకృష్ణహౌ మున గోటి శ్రీనివాసరావుహౌ జిల్లాలో ఉన్నహౌ రంగస్థలం పేద కళాకారులనుహౌ ప్రభుత్వాలు ఆదుకోవాలని జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శిహౌ భైర పట్నం రామకృష్ణ నియోజవర్గ గౌరవ అధ్యక్షులుహౌ హౌమునగోటిహౌ శ్రీనివాసరావు అన్నారు . అమరావతి మండల కేంద్రమైనహౌ సిపిఐ కార్యాలయంలో గురువారం ప్రపంచ రంగస్థలం కళాకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కలను ఆనాటి నుండి ఈనాటి వరకుహౌ కళాభిమానం మోజుతోహౌ ఉచిత నాటకాలు ఇస్తూ పూటహౌ గడవని పరిస్థితిలో కూడా రంగస్థలం పౌరాణిక నాటకాలు ఆడుతూహౌ ప్రజలు మన్నెల ఉంది.హౌ కుటుంబాల గడవకహౌ కళాకారుల పరిస్థితిహౌ అధ్వానంగా తయారైందనిహౌ ప్రభుత్వాలుహౌ కళాకారుల పెన్షన్ ఏర్పాటు చేసిహౌ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజానాట్యమండలి అధ్యక్షులు జాస్తి సత్యమూర్తి,హౌ బత్తుల రామయ్య, గుంటూరు రాజు చిక్కాల ఉదయ శేఖర్, మన్నెం సత్యనారాయణ, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

# నాగరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఆదాల



నెల్లూరు ( పలనాడు జ్యోతి) మార్చి 27 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి ఇటీవల కాలంచేశారు. ఈ నేపథ్యంలో వారి ఉత్తరక్రియలకు నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు గురువారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లోని నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి కి మాజీ ఎంపీ ఆదాల అశ్రునివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ని పరామర్శించారు. నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి ఉత్తరక్రియలో పాల్గొన్నవారిలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైస్సార్సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, నాగా శ్రీనివాసులురెడ్డి, కల్లూరు లక్ష్మిరెడ్డి, షేక్ అల్లాబక్షు, బెల్లకొండ వెంకయ్య తదితరులు ఉన్నారు.

# విజ్ఞాన ప్రదర్శనలో ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ



కడప :పలనాడు జ్యోతి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ప్రయోగాల వినూత్న పోటీల్లో కడప, రామాంజనేయ పురంలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయి విజేతలుగా నిలిచారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రాహుల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు కో-కరిక్యులర్ యాక్టివిటీస్ చాలా అవసరమన్నారు. వీటివల్ల విద్యార్థులకు చాలా వ్యక్తులతో పరిచయాలు, స్నేహాలు పెంచుకునే అవకాశం కలుగుతుందని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, వాళ్లలోని నైపుణ్యాలు మెరుగుపడతాయని ,వాళ్ళు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచనను కలిగి ఉండాలని తెలిపారు.

# కాకాని గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వం దుర్మార్గపు చర్య.

## వెలిచర్ల ధనకోటివైఎస్ఆర్సిపి జెసిఎస్ మండల కన్వీనర్



ఉలవపాడు మార్చి27 పలనాడు జ్యోతి గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ లో అరాచక పాలన కొనసాగుతూ ఉంది ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్న నాయకుల గొంతు నొక్కే విధంగా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్రంలోని ప్రజలందరూ బుద్ధి చెబుతారు. కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఆచరణలో పెట్టకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుంది. రాష్ట్రంలోని ప్రజలందరూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసే విధానాన్ని అందరూ గమనిస్తూనే ఉన్నారు రాష్ట్రంలోనీ మేధావులు , కమ్యూనిస్టులు ఆంధ్రలో అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగ విధానాన్ని ఖండించాలని మనవి చేసుకుంటున్నాం. ప్రభుత్వాన్ని మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టడం ఆనవాయితీ అయిపోయింది ఈ పాలన ఎంతో కాలం కొనసాగదు ప్రజలందరూ గమనిస్తున్నారని వైయస్సార్సీపి జెసిఎస్ మండల కన్వీనర్ వెలిచెర్ల ధన కోటి అన్నారు.

# నవోదయ సీటు సాధించిన లక్ష్మీపురం చిన్నారులు.







ఎటపాక, మార్చి 27, (పలనాడు జ్యోతి): అల్లూరి జిల్లా మండలంలో ఐదవ తరగతి చతువుతున్న విద్యార్థులు నవోదయలో ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎంపికైన విద్యార్థినిలు ఎంపికైయ్యారు. వారిలో లక్ష్మి పురం పంచాయతీలో గల పాలమడుగు గ్రామం ఎంపిపి పాఠశాలలో చదువుతున్న లక్ష్మీపురం గ్రామం నివాసి బండి కొండలరావు, లత దంపతుల కుమార్తె బండి లాస్య, ఎంపిపి పాఠశాల బాసవాగు గ్రామం కొల్లు అనిల్ కుమార్, నిర్మల దంపతుల కుమార్తె కొల్లు లేనిషా, కారేపల్లిలోని విద్వాన్ పాఠశాలలో చదుతున్న లక్ష్మీపురం గ్రామం పనితి మాధవరావు, స్వాతి దంపతుల కుమార్తె పనితి విన్నిక లు నవోదయ సీటు సాధించి ఆరో తరగతికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పలువురు విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

# మే 1 నాటికి నాటు సారా రహిత జిల్లాగా మార్చాలి : మంత్రి కొల్లు రవీంద్ర



కృష్ణా :పలనాడు జ్యోతి: మే 1 నాటికి నాటు సారా రహిత జిల్లాగా కృష్ణా మార్చాలి అని ఏపి ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లాలో నవోదయ 2.0 కార్యక్రమాన్ని ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని సారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా 2016లో తొలిసారి నవోదయం ప్రారంభించాం. 13జిల్లాల రాష్ట్రంలో 11జిల్లాలు సారా రహితంగా చేశాం. గత ఐదేళ్లు మద్యాన్ని ఏరులై పారేలా చేశారు. 2019 నాటికి ఏపీ తెలంగాణ మధ్య రెవెన్యూ వ్యత్యాసం 4వేల కోట్లు ఉండగా 2024నాటికి 40 వేల కోట్లకు చేరింది. రాష్ట్రంలో నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడం, పొరుగు రాష్ట్రాల నుండి ఎక్కువగా మద్యం అక్రమంగా దిగుమతి కావడం వలన ఆదాయం కోల్పోయాం. మరో వైపు సెబ్ పేరుతో ఎక్సైజ్ వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసింది. ఫలితంగా నిఘా కొరవడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్సైజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కన్నా పెద్దదని మొన్నటి వరకు వైసీపీలో ఉన్న వారే నేడు బయట పెట్టారు. కిళ్ళీ కొట్టులో కూడా డిజిటల్ పేమెంట్స్ ఉన్న సమయంలో మన రాష్ట్రంలో క్యాష్ అండ్ క్యారీ పేరుతో దోపిడీ చేశారు. బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు సారాకు అలవాటు పడ్డారు. కల్తీ సారా కారణంగా జంగారెడ్డి గూడెంలో 42మంది ప్రాణాలు వదిలారు. నాటు సారా తయారీలో యూరియా, బ్యాటరీ పౌడర్ లాంటివి కలుపుతున్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే ప్రజల ప్రాణాలు కాపాడగలం. నెల రోజుల్లో నాటు సారా జిల్లాగా కృష్ణా జిల్లాను మార్చి చూపిద్దాం. సారా అమ్మకాలపై దాడులు చేయడంతో పాటుగా, వ్యాపారులకు పునరావాసం కల్పిద్దాం. పేదలకు అవసరమైన స్వయం ఉపాధి కల్పించి నాటు సారా లేకుండా చేద్దాం. డీ అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు ద్వారా బాధితులకు భరోసా కల్పిద్దామని' ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నవోదయం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లు మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డి.కె.బాలాజీ ఆవిష్కరించారు. నవోదయం 2.0 కార్యక్రమం ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ డికె బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మందులతో టీబి దూరం : డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి



కడప:పలనాడు జ్యోతి: టిబి ఉన్నవారు మందులు వాడితే పూర్తిగా దూరమవుతుందని డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టీబీ ఉన్నవారికి, కుటుంబ సభ్యులకు టీబీ టెస్ట్ డోస్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42గంటల తరువాత పాజిటివ్ వస్తే టీబీ చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. నెగటివ్ వచ్చిన వారికి 3 హెచ్ పి మూడు నెలలు చికిత్స అందిస్తామని చెప్పారు. టీబీ టెస్ట్ డోస్ చేయడం వలన టీబీ వీలైనంత త్వరగా నిర్ధారణ చేసి టీబీ ని నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఎం పి హెచ్ ఎస్ రవీంద్రనాథ్, సిహెచ్ఓస్ తౌఫిక్ అలీ, ఫరూక్, ఉదయశ్రీ, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ శ్రీదేవి పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ఆధార్ సెంటర్ ఏర్పాటు ఎంపీడీవో



విడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 27 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం ఊటుకూరు – పెద్ద పాలెం లో గ్రామం లో సచివాలయం నందు28 తేదీ ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అధికారి పి నగేష్ కుమారి మంగళవారం ప్రకటన తెలిపారు కావున పాఠశాల మరియు అంగన్వాడి పిల్లలు ఆధార్ నమోదు, జరుగు తుందని ఫోన్ నెంబర్లింకింగ్, చిరునామా మార్పులు, వేలు ముద్రలు అప్డేట్ చేసుకోవాలని కోరారు

# ఉపాధి హామీ సమస్యలపై ఏప్రిల్ 1 న కలెక్టరేట్ వద్ద ధర్నా



విజయనగరం:పలనాడు జ్యోతి: ఉపాధి హామీ బకాయి బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరుతూ ఏప్రిల్ 1న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో కూలీలు, మెట్లు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ. జగన్మోహన్రావు పిలుపునిచ్చారు. గురువారం దుప్పాడ, జొన్నవలసలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న చెరువులు వద్ద కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్రావు మాట్లాడుతూ 9 వారాలకు పైగా ఉపాధి బిల్లులు బకాయిలు ఉన్నాయని తెలిపారు. నెలల తరబడి ఉపాధి హామీ బిల్లులు చెల్లించకపోవడంతో కూలీల్లో పనిపై ఆసక్తి తగ్గిపోతుందని, ప్రభుత్వం ప్రకటించిన కూలి డబ్బులు కూడా రావటం లేదన్నారు. గతంలో మజ్జిగ, నీరు, టెంట్లు ఏర్పాటు చేసే వారిని, పారలు, గునపాలు తట్టలు లకు డబ్బులు, గ్రామం నుంచి చెరువుకు ఉండే దూరాన్ని బట్టి ట్రావెలింగ్ అలవెన్స్ ఇచ్చే వారిని, వాటిని ప్రస్తుతం అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఎండలు తీవ్రత పెరుగుతుంది. వడగాల్పులు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఒక పూట పని నిర్వహించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కుటుంబానికి రెండు వందల రోజులు పని, రోజు కూలి 600 చెల్లించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు సిఐటియు మద్దతిస్తుందని, ఉపాధి కూలీలు ,మెట్లు పాల్గొనాలని, పిలుపునిచ్చారు.

# జాతీయ కబడ్డీ పోటీలకు అనురాధ, సుమంత్ లు ఎంపిక



విజయనగరం :పలనాడు జ్యోతి: ఈ నెల 28 నుండి 31 వరకు బీహార్ రాష్ట్రం లో జరగబోయే జాతీయ సబ్ – జూనియర్ బాల, బాలికల చాంపియన్ షిప్ కు విజయనగరం జిల్లాకు చెందిన ఎం. అనురాధ, ఈ.సుమంత లు ఎంపికయ్యారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా కబడ్డి సంఘం ఛైర్మన్ ఐ వి పి రాజు, అధ్యక్ష, కార్యదర్శులు, ఎ. రంగారావుదోర కె.వి . ప్రభావతి ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణరావు, పీడీ సౌధమణిలు హర్షం వ్యక్తం చేశారు.

# గాజాపై మారణహోమాన్ని ఆపాలి




విశాఖ:పలనాడు జ్యోతి: గాజాపై మారణ హెూమాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పౌర ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మార్క్సిస్ట్ అధ్యయన కేంద్రం కన్వీనర్ జె.వి. సత్యనారాయణ మూర్తి, మానవ హక్కుల వేదిక ఎపి, తెలంగాణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వి.ఎస్ కృష్ణ మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని తక్షణం నిలుపుదల చేయాలన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్ దాడులకు తెగబడటం దుర్మార్గం అన్నారు.

# వక్ఫ్ ఆస్తులను కాపాడాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



మండపేట (కోనసీమ) : పలనాడు జ్యోతి: మండపేట పట్టణం కలువపువ్వు సెంటర్లోని జామియా మసీదు స్థలంలో జొన్నల వెంకటేశ్వరరావు కుమారులు ఇద్దరు అక్రమ భవనం కట్టారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆక్రమించి కట్టిన భవనాన్ని వెంటనే లాక్కుని మసీదుకు అప్పగించాలని కోరుతూ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు ముస్లిం నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళకు ముస్లిం నాయకులు ఎండీ అతావుర్ రెహ్మాన్, ఎండీ కరీం, సల్మాన్ హుస్సేన్, గయాసుద్దీన్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జామియా మసీద్ చుట్టూ వున్న షాపింగ్ కాంప్లెక్స్ గతంలో ఆక్రమణకు గురైందని, దాన్ని జొన్నల వెంకటేశ్వరరావు ఆయన కుమారులు కొనుగోలు చేసి మున్సిపల్ అనుమతులు లేకుండా మసీదు స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించి కట్టారని వివరించారు. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అండదండలతో వక్ఫ్ భూమిని కాజేసి అక్రమంగా రెండంతస్తుల భవనం కట్టారని తెలిపారు. అప్పటి మున్సిపల్, రెవెన్యూ అధికారులు రామ్ కుమార్, తంగెళ్ళ రాజరాజేశ్వరరావులు ముడుపులు అందుకుని అక్రమ నిర్మాణ దారునికి కొమ్ము కాశారని ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యలు తీసుకుని మసీదు స్థలంలో కట్టిన భవనాన్ని తిరిగి మసీదుకు అప్పగించాలని వేగుళ్లను వేడుకున్నారు. ఈ విషయంపై తక్షణమే చర్యలు చేపట్టాలని కమిషనర్ ను ఎమ్మెల్యే వేగుళ్ల ఆదేశించారని ఫిర్యాదుదారులు తెలిపారు.

# తోపుడు బండ్ల వ్యాపారులకు నోటీసులు అందజేసిన పంచాయితీ సిబ్బంది



నార్పల (అనంతపురం) :పలనాడు జ్యోతి: మండల కేంద్రమైన నార్పల మెయిన్ రోడ్డు అయిన గుగూడు రోడ్డు సంత మార్కెట్ రోడ్డులో రోడ్డు కు అడ్డంగా పండ్ల వ్యాపారాలు, జ్యూస్ వ్యాపారాలు చేసే తోపుడు బండ్లు నిర్వాహకులకు రోడ్డుమీద కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారికి గురువారం పంచాయితీ సిబ్బంది నోటీసులు అందజేశారు. ఇకనుండి రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు పెట్టరాదని, రోడ్డుపైన ఉన్నటువంటి కూరగాయల దుకాణాలు తీసివేయాలని వారు తెలిపారు. గత కొద్ది కాలంగా మండల కేంద్రమైన నార్పల లో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో రోడ్డుపైన తోపుడు బండ్లు, కూరగాయల దుకాణాలతో పాటు రోడ్డుపైన దుకాణాల ముందర ద్విచక్ర వాహనాలు అడ్డంగా ఉంచితే అటువంటి వాహనాలపై జరిమానా విధించడంతోపాటు దుకాణదారులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ కౌలుట్లయ్య ఎస్సై సాగర్ తెలిపారు. అనంతరం పంచాయతీ అధికారులను పిలిపించి రోడ్డుకు అడ్డంగా ఎవరైనా తోపుడు బండ్లు కూరగాయల అంగళ్ళు పెట్టుకున్న వారికి పంచాయతీ తరపున ఒకసారి నోటీస్ అందజేసి, తగిన గడువు లోపు తొలగించుకోవాలని డిఎస్పి తెలిపారు. అయినా వారు తొలగించని పక్షంలో పోలీస్ బందోబస్తు ద్వారా పంచాయితీ సిబ్బందిచే అటువంటి వాటిని తొలగించడం జరుగుతుందని తెలిపారు.

# సజావుగా ఎంపీపీ ఎన్నిక



రొద్దం (అనంతపురం) :పలనాడు జ్యోతి: సజావుగా ఎంపీపీ ఎన్నికను నేడు మండల అధికారులు నిర్వహించారు. రొద్దం మండలం వైసీపీ పార్టీ ఎంపీపీ చంద్రశేఖర్ ఘత కొన్నిరోజుల క్రితం క్యాన్సర్ తో మృతి చెందారు. దీంతో కొన్నిరోజులుగా ఖాళీగా ఉన్న ఎంపీపీ పోస్టును వైస్ ఎంపీపీ రామాంజినమ్మను ఇంచార్జ ఎంపీపీ గా నియమించారు. దీంతో ఆ పోస్ట్ కీ అధికారులు ఎంపీపీ నియమించాలనే ఉదేశ్యం తో మండలంలో ఉన్న 14మంది ఎంపీటీలలో ఎంపీపీ మృతి చెందగా మిగిలిన 13మంది ఎంపీటీసీలలో నల్లూరు ఎంపీటీసీ ని వైసీపీ పార్టీ ఎంపీపీ గా బలపరచగా వైసీపీ పార్టీకి చెందిన నల్లూరు ఎంపీటీసీ నాగమ్మ ను బలపరిచిన కార్యాలయం లోకి వెళ్లారు. దీంతో ప్రొసీడింగ్ అధికారి సత్యసాయి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా పీడీ కే. విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నిక చేతులు ఎత్తి ఎన్నుకొనే విధానం ద్వారా నిర్వహించారు. దీంతో అందరూ ఆమెకు మద్దతు తెలపగా అధికారులు ఆమెను నియమించారు. దీంతో ఆమెను ఎంపీపీ గా ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. దీంతో పెనుకొండ సి ఐ ఆధ్వర్యంలో గట్టి బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రామ్ కుమార్, పోలీసులు, ఎంపీటీసీ లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భారాలు రద్దు చేయాలని 28న ధర్నా

విజయనగరం టౌన్ : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని, ఆధానితో చేసుకున్న సేకి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 28న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు పిలుపునిచ్చారు. “విద్యుత్ సాకులు” పుస్తకం విజయనగరం కోట వద్ద కార్మికులుతో కలిసి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎటువంటి విద్యుత్ చార్జీలు పెంచమని చెపుతూనె ట్రూఆప్ చార్జీలు, పేరుతో ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసింది మరల ఇప్పుడు సేకి ఒప్పందం ప్రకారం విద్యుత్ భారాలు ప్రజలపై వేయడం దుర్మార్గం అని తక్షణమే సేకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు

# సమాజవాది పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం





పలనాడు జ్యోతి, బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్, మార్చి 27 సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు శు భాకాంక్షలతో స్థానిక జిబిసి రోడ్ లోని సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయం దగ్గర (మేధ కాలేజ్ ప్రాంగణం) పాదచారులు ప్రయాణికులు మొదలైన వారికి చల్లని మంచి నీటిని ఉచితంగా సరఫరా చేసే చలి వేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ చలివేంద్రం ప్రారంభం చేసి వేసవి కాలంలో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజవాది పార్టీ బాపట్ల ప్రజల మన్నన పొందటం చాలా హర్షనీయమని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేద శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజవాది పార్టీ వ్యవస్థాపకులు ఆధునిక భారతదేశంలో అభిమానులచే నేతాజీ అని పిలి పించు కొన బడడిన కీర్తిశేషులు ములాయం సింగ్ యాదవ్ సోషలిస్ట్ ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నాయకత్వ అడుగుజాడలలో పయనిస్తూ సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు మంచినీరు కూడా డబ్బు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడిన రోజులలో వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తి ని తీర్చడానికి చల్లని మంచి నీటిని ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో పెద్దల సహకారంతో వివిధ సామాజిక కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు తదనంతరం చలివేంద్రం ప్రారంభ సందర్భంగా తొలిరోజు చల్లని మజ్జిగ సుమారుగా 500 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ మద్ది బోయిన తాతయ్య పిన్ని బోయిన వెంకటేశ్వర్లు బోయిన సూరిబాబు కాంద్రు శరత్ కుమార్ మొర్ల చిన వెంకటేశ్వరరావు కొమ్మన బోయిన ఫణింద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అప్రజాస్వామికం



వేంపల్లె :పలనాడు జ్యోతి: పార్లమెంటులో ప్రతిపక్ష, కాంగ్రెస్ అగ్రనేత అయిన రాహుల్ గాంధీకి స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం, అప్రజాస్వామికమని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా లోక్ సభలో రాహుల్ గాంధీ మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం ఇవ్వకపోవడంతో పాటు బుధవారం రాహుల్ గాంధీ లోక్సభ స్పీకర్ సభను వాయిదా వేసి వెళ్ళి పోయినందుకు నిరసనగా గురువారం వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల రిబ్బన్లు కట్టుకొని బిజెపి ప్రభుత్వంపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి తులసి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 140 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల పార్టీ అన్నారు. రవి అస్తమించని బ్రిటీష్ పాలకులను తరిమికొట్టి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. నవ భారత నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించడంతో పాటు స్వాతంత్రం అనంతరం 78 సంవత్సరాలలో 55 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన పార్టీ అన్నారు. గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, పటేల్, సంజీవరెడ్డి, ఇందిరమ్మ, సోనియమ్మ లాంటి గొప్ప నాయకులు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించారని చెప్పారు. దేశ సమగ్రత కోసం మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లాంటి కాంగ్రెస్ అగ్ర నాయకులు ఆత్మ బలిదానం చేశారని తెలిపారు. దేశ భక్తుల, త్యాగధనుల పార్టీ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని పరిరక్షించిన పార్టీ అని అలాంటి నాయకులను లోక్ సభలో మాట్లాడేందుకు అనుమతి ఇవ్వక పోవడం శోచనీయమన్నారు. 99 మంది లోక్ సభ సభ్యులు వుండి పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉందన్నారు. అటువంటి ప్రధాన ప్రతిపక్ష హెూదా కలిగిన కాంగ్రెస్ పార్టీకి లోక్ సభలో నాయకుడుగా రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఒక్క మాటలో చెప్పాలంటే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో షాడో ప్రధాన మంత్రి నైనా రాహుల్ గాంధీ కి స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. రాహుల్ మాట్లాడుతుండగా స్పీకరు సభను వాయిదా వేసి వెళ్ళిపోవడం అవమానకరమని తులసి రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా నిరుద్యోగం, అధిక ధరలు, అప్పులు, రైతాంగ సమస్యలు, కుంభ మేళా మృతులు, భారతీయులకు అమెరికా అధికారులు బేడీలు వేయడం లాంటి అంశాలపై మాట్లాడవలసిన అవసరం ఉందన్నారు. అందుకు అవకాశం ఇవ్వకపోవడం అప్రజాస్వామికం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే మన దేశానికి ఇది మంచిది కాదన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, వేంపల్లె, పులివెందుల, వేముల, చక్రాయపేట, పెండ్లిమర్రి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, అనిల్ కుమార్ రెడ్డి, వెంకటేష్, రామాంజనేయరెడ్డి, మహబూబ్ బాషా మాష్, ఉత్తన్న,బద్రి, సాయి, రవి, నాగరాజు, చందు, అనిల్ రమణ, వినయ్, వేమారాజా, వేమయ్య మదార్ పాల్గొన్నారు.

# వినియోగదారులు హక్కులు,సైబర్ నేరాలపై అవగాహన అవసరం



సరుబుజ్జిలి (శ్రీకాకుళం) :పలనాడు జ్యోతి: వినియోగదారులు తమ హక్కులపై అవగాహన ఏర్పరుచుకోవాలని జవహర్ నవోదయవిద్యాలయం ప్రిన్సిపల్ పరుశరామయ్య అన్నారు. వినియోగదారుల హక్కులు, సైబర్ నేరాలపై ఆశ్రా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయంలో వినియోగ దారుల హక్కులు, బాధ్యతలు,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంజి ఆర్ ఏజ్రా మాట్లాడుతూ ఆశ్రా సంస్థ ద్వారా జిల్లాలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు మోసపోకుండా ఉండడానికి తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. వినియోగదారుడు కొనే ప్రతి వస్తువు పైన కొన్ని హక్కులు ఉంటాయని, ఆ విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన న్యాయమైన, స్థిరమైన జీవితం వైపు ముందడుగు వేయాలన్నారు. మోసపూరిత చర్యలు లేకుండా ముందుకు సాగాలని, సైబర్ క్రైమ్ కు దూరంగా ఉండాలని వివరించారు. ఇటీవల పెరుగుతున్న ఆన్లైన్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తం కావాలన్నారు. సైబర్ క్రైమ్ వలలో చిక్కకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ ఎస్ విశ్వేశ్వర రావు,డ్రగ్స్ కంట్రోల్ శ్రీనివాస్,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కె వెంకట్ రత్నం,సివిల్ సప్లయ్ అధికారి రమణ , ఎస్ ఐ బి హైమావతి పాల్గొని అవగాహన కల్పించారు.ఆశ్రా సభ్యులు ఉపాధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ గేదల ఇందిరా ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఆనంద్ గజపతి రావు, సీనియర్ అడ్వకేట్, కార్యవర్గ సభ్యులు కట్టా పార్ధ సారధి, బాలకృష్ణ పట్నాయక్, జవహర్ నవోదయ విద్యాలయం వైస్ ప్రిన్సిపల్ బేతన స్వామి ,ఉపాధ్యాయలు కె అనీరోజ్,ఆనంద్ రాజు,ఆదినారాయణ,మల్లీ కర్జన్ రావు,కె వి ఆర్ కె యాదవ్,బాబు రావు,రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని పార్లమెంట్లో రద్దు చేయాలి

తిరుపతి:పలనాడు జ్యోతి: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టను వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ తిరుపతిలో గురువారం ఉదయం పెద్ద మసీదు సమీపంలో ముస్లింల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు సిపిఎం, జన విజ్ఞాన వేదిక, సిపిఐ ఎమ్మెల్, వైసిపి, ఆర్.పి.ఐ, సిఐటియు, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చి ముస్లింలను అణగదొక్కే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ చట్టం వల్ల ముస్లింలకు నష్టమే తప్ప ఎలాంటి ఉపయోగం లేదని తెలిపారు. మోడీ ప్రభుత్వం ముస్లింలపై ఒక పథకం ప్రకారమే వివరిస్తుందని విమర్శించారు.వక్ఫ్ సవరణ చట్టాన్ని సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుంది అన్నారు. ఈ చట్టంలో ముస్లింలు లేకుండా ఇతర మతస్తులను పెట్టడంపై తమ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని వెల్లడించారు. ఏపీ ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి మాట్లాడుతూ ఈ చట్టం అమలు చేయవద్దని తమ కోరుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకోరావడం అన్యాయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ బిల్లును పార్లమెంట్లో వ్యతిరేకించాలని కోరారు.

# వయో పరిమితి పెంపుతో కాపు సంక్షేమ సేవ సంఘం నేతల హర్షం.

ఏలూరుజిల్లా మార్చి 27 పలనాడు జ్యోతి: కాపు కులస్తులు స్వయం ఉపాధి రుణం కోసం నమోదు చేసుకోవడానికి వయో పరిమితిని 50 సంవత్సరాలు నుంచి 60 ఏళ్ల వరకు పెంచడంతో కాపు సంక్షేమ సేవా సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాపు కులస్తులు సబ్సిడీ రుణాలు పొందేందుకు గతంలో వయోపరిమితి 21 సంవత్సరం నుండి 50 సంవత్సరాల మధ్య ఉండేది. ఈ వయా పరిమితిని మిగతా అన్ని కులాలతో పాటు సమానంగా 60 ఏళ్లకు పెంచారు ఈ సందర్భముగా కూటమి ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం కాపు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అద్యక్షులు శ్రీ పులి శ్రీరాములు గారు . రాష్ట్ర ముఖ్య సలహాదారు మోటేపల్లి చంద్రశేఖర్ గారు. జిల్లా అధ్యక్షులు. పూజారి నిరంజన్ గారు , ఏలూరు టౌన్ అధ్యక్షులు వాసరాజు గారు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలపై ప్రభుత్వ ఆదేశానుసారం డిస్కౌంట్

ఏలూరు జిల్లామార్చి,మార్చి 27 పలనాడు జ్యోతి: ఉగాదిఉగాది మరియు రంజాన్ పండుగలను పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సరి కొత్త వస్త్రాలపై 30% డిస్కౌంట్ మరియు ఎంపిక చేసిన చేనేత వస్త్రాలపై 45% డిస్కౌంట్ ను ఇస్తున్నట్లు ఆప్కో రాజమండ్రి మండల వాణిజ్య అధికారి బి. హరి ప్రసాద రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లా లోని సి. ఆర్ రెడ్డి షో రూమ్, నేత బజార్ భవనం, సి. ఆర్ రెడ్డి కళాశాల ఎదురుగా గల ఆప్కో విక్రయ శాలలలో పై ఆఫర్ లు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఆప్కో విక్రయ శాలలు సందర్శించి తమకు కావలసిన రాజమండ్రి, బందరు ,వెంకటగిరి, మాధవరం, చీరాల, ఉప్పాడ చీరలు , షర్టింగ్ ,దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ మొదలగు చేనేత వస్త్రాలు కొనుగోలుచేసి చేనేత వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించి చేనేత కార్మికులను ఆదరించాలని కోరారు.

# ది జాంపేట కో ఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు...



అంబేద్కర్ కోనసీమ జిల్లా: మార్చి 27 పలనాడు జ్యోతి: మార్చి 26, రావులపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది జాంపేట కో ఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచి కార్యాలయాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర గారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, గొలుగురి వెంకటరెడ్డి, జక్కంపూడి వెంకటస్వామి,సిద్దిరెడ్డి శ్రీను, నందం సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ వెంటనే పూర్తి చేయాలి




రాజమహేంద్రవరం జిల్లా: మార్చి 27 పలనాడు జ్యోతి: మార్చి 26 రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలు 2025-26 సంవత్సరానికి సంబంధించిన గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ (జిపిడిపి) వెంటనే పూర్తి చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారిణి ఎం. నాగలత ఆదేశించారు. రాబోయే సంవత్సరానికి ఏఏ అభివృద్ధి పనులు చేపట్టాలి,ఏ పనులకు ఎన్ని నిధులు కేటాయించాలి వంటి వన్నీ ఆన్ లైన్ ద్వారా పూర్తిచేసి వెంటనే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. దీనికి సంబంధించి కడియం మండలం వేమగిరి పంచాయతీలో జిపిడిపి తయారీ విధానాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నాగలత మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున తక్షణమే డివిజన్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలన్నీ ఈ గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్లు సిద్ధం చేయాలన్నారు. ప్లాన్ అనుమతి పొందిన తర్వాతనే గ్రామ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వేమగిరి పంచాయతీ కార్యదర్శి రూప్ చంద్,సచివాలయ కార్యదర్శి పాపారాయుడు తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ ను నిషేదించాలి

..ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసిన వాటిని వినియోగించుకోవాలి



భీమవరం: మార్చి 27 పలనాడు జ్యోతి: ప్లాస్టిక్ ను నిషేదించాలని, వాటికి ప్రత్యామ్నాయంగా జిల్లా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని వాటినే వినియోగించుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో బార్డోలి స్కూల్ విద్యార్థులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ గంధం శ్రీదేవి, ఉపాధ్యాయులు ఉమా శంకర్, కే జ్యోతి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై నేటి విద్యార్థులు యువత దృష్టి సారించాలని, ప్లాస్టిక్ వాడకంతో ఎన్నో అనర్థాలున్నాయన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ఎన్నో వస్తువులు వచ్చాయని, గుడ్డ సంచులనే వాడాలని కోరారు. అనంతరం బ్యాంక్ కాలనీలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు.

# రాత్రిపూట తిరిగే ఆటో కార్మికులకు పోలీస్ గుర్తింపు కార్డులు ఇప్పిస్తాం దళరులను ఆశ్రయించవద్దు..



రాజమహేంద్రవరం జిల్లా: మార్చి 27 పలనాడు జ్యోతి: ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావుకు ఆటో వర్కర్స్ సత్కారం రాత్రిపూట కూడా తిరిగే ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు ఇప్పిస్తామని జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావు హామీ ఇచ్చారు.కంబాలచెరువు ఎం.ఎస్.ఆర్. హైటెక్ బస్టాండ్ ఆటో డ్రైవర్స్ ఆధ్వర్యంలో బుధవారం గంగాధరరావు కు ఆత్మీయ సత్కారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్ టి యు సి పార్టీలకు సంబంధం లేదని,ఏ పార్టీలో ఉన్నా ఐఎన్టీయూసీ లో ఉండవచ్చని జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి చెప్పారని అన్నారు. ఇటీవలే కాంగ్రెస్ లో ఉన్న జె.టి.రామారావు అనే వ్యక్తి అతనే ఐఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు అని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడుగా కూడా నేనే అని చెప్పుకుంటున్నారని అయితే ఎవరు నియమించారని మీడియా ప్రతినిధులు అడిగితే పొంతనలేని సమాధానాలు చెప్పారని వాసంశెట్టి విమర్శించారు. అందుకే కార్మికులు ఎవరూ ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, వారి సంక్షేమం కోసం ఐ ఎన్ టి యు సి కృషి చేస్తుంది అని ఆయన హామీ ఇచ్చారు. పుష్కరాల సమయంలో బయటి నుంచి వచ్చే ఆటో డ్రైవర్లు, రాజమండ్రి నగరంలో ఉండే ఆటో డ్రైవర్లు ఎవరనేది యూనియన్స్ ద్వారానే పోలీసులు గుర్తించి గుర్తింపు కార్డులు అందచేయిస్తామని వాసంశెట్టి గంగాధరం చెప్పారు. సత్కార కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఉభయ రాష్ట్రాల జనరల్ సెక్రటరీ నారాయణరావు,టి.లక్ష్మి నరసింహారావు,గూడూరి సుధాకర్,కుమరపు దాసు,బళ్ళ శ్రీరామమూర్తి,మట్టపర్తి ధనరాజు,గెద్దాడ చిన్న,డి.పురుషోత్తమరావు,పి.నరసింహరావు, టి.సురేంద్రకుమార్, ఎస్.కె.అసారఫ్,ఈ.శ్రీనివాస్,ఎస్.కె.సత్తార్,ఎం.శ్రీను,ఎస్.కె.శ్రీను పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి....



పార్వతీపురం మన్యం జిల్లా: మార్చి 27 పలనాడు జ్యోతి: ఒక వ్యక్తి దగ్గర నుండి 60 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏ సి పి అధికారులకు పట్టుబడ్డ జిల్లా మత్స్య శాఖ అధికారి వేముల తిరుపతయ్య మత్స్యశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు తిరుపతయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూనే ఏసీబీ అధికారులు...

# ప్రజలకు సదుపాయాలు అన్ని సక్రమంగా అందేలా చూడాలి కమిషనర్ కేతన్ గార్గ్, ఐ.ఎ.ఎస్.,





రాజమహేంద్రవరం జిల్లా: మార్చి 27 పలనాడు జ్యోతి:, నగరపాలక సంస్థ ప్రజలకు అందిస్తున్న సదుపాయాలు నీటి సరఫరా, వీధి దీపములు, చెత్త సేకరణ సక్రమంగా అందేలా చూడాలని, మేజరు డ్రైన్ల డిసిల్టేషను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ విభాగము అధికారులను కమిషనరు కేతన్ గార్గ్, ఐ.ఎ.ఎస్., వారు ఆదేశించారు. రెండవ డివిజనులో గోపాల్ నగర్ పుంత, శ్రీనివాస గార్డెన్ ప్రాంతములలో నిర్మించిన రోడ్లను పరిశీలించారు. రోడ్లను రెండు ప్రక్కల డ్రైన్ల యొక్క గోడల వరకు నిర్మించాలని, అందువలన దుమ్ము లేక రోడ్లు శుభ్రంగా ఉంటాయన్నారు. అలాగే డ్రైన్ల యొక్క గోడలను రోడ్లకు అనుగుణంగా ఎత్తు చేయాలని అన్నారు. సందర్భముగా గోపాల్ నగర్ పుంతలో ప్రజలతో సంభాషించి, వారికి అందవలసిన సదుపాయాలు ఏ మేరకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తాము చెల్లించాల్సిన ఆస్థిపన్ను మరియు నీటి చార్జీలు వెంటనే చెల్లించాలని అన్నారు. తదుపరి స్థానిక 16వ వార్డులో ఆవ వాంబే కాలని 100 అడుగుల రోడ్ లో కాలువ మరియు వాటిపై స్లాబులను పరిశీలించారు. డ్రైన్ల నుంచి పోతున్న పైపు లైన్ల వెంటనే తొలగించాలని అన్నారు. ఎక్కడైనా కాలువలలోంచి వెళుతున్న పైపులైన్లు వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆవ ఛానల్ కాలువలో ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని, అలాగే నగరంలో పెద్ద కాలువలలో చెత్తను తొలగించే కార్యక్రమం వెంటనే చేపట్టాలని ఆదేశించారు. పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రీటా, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటలక్ష్మి, లోవరాజు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా కారాగారాన్ని సందర్శించిన ఏపీ న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్



ఏలూరు జిల్లా మార్చి 27 పలనాడు జ్యోతి: అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏం సునీల్ కుమార్ (ఎఫ్.ఎ.సి) ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ ఈరోజు ఏలూరులోని జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ కారాగారంలో ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాల పైన ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన బాధ్యత న్యాయ సేవాధికార సంస్థలకు ఉందని అందులో భాగంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఖైదీలకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన నీరు, ఆహారము అందించాలని అధికారులకు సూచించినట్లు, అవసరమైన పక్షములో ఖైదీల కుటుంబాలకు న్యాయ సహాయాన్ని ఉచితంగా అందిస్తామని తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడి న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా ఉచితముగా కేసులను వాదించడం జరుగుతుందని అలాగే ప్రతి వారంలో నాలుగు రోజులు పారా లీగల్ వాలంటీర్లు ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి ఆ వివరాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తెలియజేస్తారని తద్వారా వారికి మరింత త్వరగా న్యాయ సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని కావున ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఖైదీలకు సూచించారు. అలాగే అందుబాటులో ఉన్న ఖైదీల యొక్క కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ప్రత్యక్షంగా గాని 08812 22455 లేదా 15100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో జిల్లా జైలర్లు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి



భీమవరం, మార్చి 27 పలనాడు జ్యోతి: అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రియల్ 2వ తేదీన భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అర్జీదారులతో వ్యక్తిగత దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్టు సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. బుధవారం భీమవరం పట్టణంలోని రెల్లి కాలనీ రామాలయం వద్ద ఇళ్ళు లేని పేదలతో ఇంటి స్థలాలకై అర్జీలను సిపిఐ నాయకులు పూర్తి చేయించారు. ఈ సందర్బంగా భీమారావు మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటిందని పేదల ఇంటి కలలు ఎప్పుడు నెరవేరుస్తారని కోనాల ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పేదలు గజం భూమి కూడా కొనలేని పరిస్థితుల్లో ఉన్నారని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు ఒక పక్క, వారి ఆదాయంలో సగం ఇంటి అద్దెలకు పోతుందన్నారు. పేదలు అద్దె ఇళ్ళల్లో కాకుండా స్వంత ఇళ్ళలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. జగనన్న నివేశనా స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు కూడా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని భీమారావు డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోనాల డిమాండ్ చేశారు. ప్రతీ పేద కుంటుంబం ఇంటి స్థలం పొందే వరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, ప్రజా నాట్యమండలి నాయకులు ఛాన్ భాషా, ఏఐటియుసి నాయకులు నీలాపు విశ్వనాథం, అల్లం భాస్కరరావు, పి. శ్రీనువాసరావు, ఎన్. తిరుమల, డి. దివాకర్, జి. నానీ, ఆర్. సుందర్రావు, మహిళా నాయకులు బి.వెంకటలక్ష్మి, ఎం. విజయకుమారి, ధనలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

# పోలవరం ప్రాజెక్టువద్ద చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు





ఏలూరు జిల్లా మార్చి 27 పలనాడు జ్యోతి: గురువారంపోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించడం కోసం వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపర్యటన ఏర్పాట్లను మంత్రి నిమ్మలనాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు 18 నెలలు కష్టపడి దయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడన్నారు. జగన్ నిర్వాహకం వల్ల కొత్తగా 990 కోట్లతో దయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సి వస్తోందనితెలిపారు. గత ఐదేళ్లు పోలవరం ఆలస్యం కావడం వల్ల రాష్ట్రం ఆర్థికంగా 50 వేల కోట్ల రూపాయలు నష్టపోయామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి 12,157 కోట్ల రూపాయలు నిధులు సాధించారన్నారు' చంద్రబాబు కృషితోనే పోలవరం ప్రాజెక్ట్ కు, నేటికి రూ. 5052 కోట్ల నిధులు అడ్వాన్స్ గా రావడం జరిగిందన్నారు. నాడు జగన్ ప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన పోలవరం రియంబర్స్మెంట్ నిధులను సైతం దారిమళ్లించి ప్రాజెక్ట్ ను విధ్వంసం చేసిందన్నారు. నేడు డబుల్ ఇంజన్ సర్కార్ ఫలితాలు, పోలవరం పనుల ప్రగతిలో కనిపిస్తున్నాయన్నారు. అంతర్జాతీయ నిపుణుల కమిటీ, సి డబ్ల్యూ సి, పి పి ఎ,లను ఎప్పటికప్పుడు సమన్వయపరచుకుంటూ 2027 డిసెంబర్ కు ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసేలా, డిజైన్స్ కు అనుమతులు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

# కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలో ప్రతి బుధవారం కార్యకర్తలతో సమావేశం : ఎమ్మెల్యే సత్యానందరావు



అంబేద్కర్ కోనసీమ జిల్లా : మార్చి 27 పలనాడు జ్యోతి: కార్యకర్తే అధినేత అనేది తెలుగుదేశం పార్టీ నినాదం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి లతో కలిసి పార్టీ కుటుంబ సభ్యులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన మాట మేరకు కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరణలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి బుధవారంపార్టీకుటుంబసభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈమేరకు పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు గుర్తుచేశారు. కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెడుతోందని ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారన్నారు. పార్టీ కష్టకాలంలోఉన్నప్పుడు అండగానిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉందని అన్నారు. ఇటీవల కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించి అతిపెద్ద కుటుంబంగా మారిన నేపథ్యంలో కార్యకర్తే అధినేత అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారని ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు కార్యకర్తలతో సమావేశంనిర్వహించి వారికి అండగా నిలుస్తామని సమస్యలు పరిష్కరించాలని పార్టీ నాయకులు, శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారని వివరించారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ ఫీల్డ్ వర్క్, శంఖారావం ఫీల్డ్ వర్క్, ఓటర్ వెరిఫికేషన్, పార్టీ యాప్స్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలను మరోసారిఅభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుఆదేశాల ప్రకారం అన్ని నియోజక వర్గాల్లో ఇన్చార్జులు,ఎమ్మెల్యేలు ప్రతి బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరిస్తామని తెలిపారు. మధ్యాహ్నం నుంచి నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ప్రతీ కార్యకర్తను అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావుతెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జవాబుదారీతనం కావాలి

ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో కాలిన నోట్ల కట్టల ఉదంతం అవినీతిని మరోసారి చర్చనీయాంశం చేసింది. ఈ అంశం పార్లమెంట్‌నూ కుదిపేసింది. ఆయన నివాసంలో భారీ మొత్తంలో కాలిన కరెన్సీ కట్టల ఉదంతం వెలుగుచూసినప్పటి నుంచీ సుప్రీంకోర్టు చూపిన చొరవ, పారదర్శకంగా వ్యవహరిస్తూ త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం మంచిదే. కేంద్రంలో మోడీ నేతృత్వంలో ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ రాజ్యాంగంలోని అన్ని వ్యవస్థలనూ నీరుగార్చేందుకు, పరివార్ చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు బహిరంగ రహస్యమే. అందుకోసం ప్రలోభపెట్టడం, పదవీ విరమణ తరువాత కీలక పదవుల్లో నియమించడం తదితర అనేక టక్కుటమార విద్యలు ప్రదర్శించడంలో గత రికార్డులన్నింటినీ తిరగరాసింది. అందువల్లే అనేక వివాదాస్పద అంశాల్లో కేంద్ర ప్రభుత్వానికి, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకు అనుకూలంగా తీర్పులొచ్చాయనే విమర్శలూ ఉన్నాయి. ఈ ఉదంతంతో తనకూ, తన కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని, అప్రతిష్టపాలు చేసేందుకు చేసిన కుట్ర అని జస్టిస్ వర్మ చెబుతున్నారు. న్యాయమూర్తి లేని సమయంలో స్టోర్ రూమ్‌కు నిప్పుపెట్టి ఆయనను చిక్కుల్లో పడేసే కుట్ర అన్న దాంట్లో నిజమెంతున్నా, ఆ డబ్బు అక్కడికి ఎలా వచ్చింది? ఇందులో ఎవరెవరిది బాధ్యత అన్న అంశాలను తేల్చాలి. గతంలోనూ ఇలాంటి ఉదంతాలు బయటపడినప్పటికీ%% సిజెఐ, కొలీజియం స్పందించిన తీరు పారదర్శకంగానే ఉంది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదిక తెప్పించుకోవడంతోపాటు న్యాయపరమైన విధులన్నింటినీ నిలిపివేయాలని కొలీజియం నిర్ణయించింది. ఆయనను అలహాబాద్ హైకోర్టుకు తిప్పి పంపాలన్న ఆదేశం వివాదాస్పదమవుతోంది. అవినీతి పరులను పంపించడానికి తమ హైకోర్టు డంపింగ్ యార్డు కాదంటూ అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ (ఎహెచ్‌సిబిఎ) చేసిన వ్యాఖ్య తీవ్రమైనది. న్యాయవ్యవస్థ ప్రజా విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మ ఇచ్చిన అన్ని తీర్పులనూ సమీక్షించాలని ఎహెచ్‌సిబిఎ చేస్తున్న డిమాండ్‌నూ పరిగణనలోకి తీసుకోవాలి. సిఎఎ వ్యతిరేక నిరసనలు, మీడియా స్వేచ్ఛపై పరిమితులు, ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు, యుపిలో బిజెపి నేత అవినీతి తదితర అంశాల్లో నిష్పాక్షికంగా, న్యాయబద్ధంగా తీర్పులివ్వకుండా రాజకీయ ప్రభావంతో ప్రభుత్వ ఎజెండాకు అనుకూలంగా జస్టిస్ వర్మ తీర్పులిచ్చారనే విమర్శలున్నాయి. అయితే, ఇదే అదనుగా కేంద్రం, గోడీ మీడియా కొలీజియం వ్యవస్థను అప్రతిష్ట పాలు చేసి, తాము అనుకున్న విధంగా నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (ఎన్‌జెఎసి) ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించే ప్రమాదముంది. ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకం నుంచి చీఫ్ జస్టిస్‌ను తప్పించి, తను అనుకున్న వారిని నియమించుకున్నట్టుగానే న్యాయ వ్యవస్థను చెప్పుచేతల్లోకి తీసుకునే దుర్మార్గమిది. మోడీ అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ఇందుకు ప్రయత్నం జరగ్గా, దానిని కొట్టివేయడం ద్వారా సుప్రీంకోర్టు కొలీజియం వ్యవస్థను నిలబెట్టుకుంది. బిజెపి పెద్దలు, న్యాయశాఖ మంత్రులు, రాజ్యసభ ఛైర్మన్ ఇప్పటికీ పలు సందర్భాల్లో ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉండేవిధంగా రూపొందించిన ఎన్‌జెఎసిని కీర్తిస్తుంటారు. తమకు నచ్చనివారిని కొలీజియం సిఫార్సు చేస్తే ఆ నియామకాలకు మోకాలడ్డుతున్న తీరును ఇప్పటికే చూస్తున్నాం. ఇక ఎన్‌జెఎసి గాని వస్తే పారదర్శకతకు పాతర వేసే ప్రమాదమే అధికం. నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, జస్టిస్ వర్మను అభిశంసించాలని పార్లమెంటులో ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. రాజ్యానికి సంబంధించిన ప్రధాన అంశాలనూ, పరిధులనూ నిర్ణయించే గొప్ప అధికారం రాజ్యాంగం ద్వారా సంతరించుకున్న న్యాయ వ్యవస్థ పూర్తి జవాబుదారీతనంగా, పారదర్శకంగా ఉండాల్సిందే. రాజ్యాంగ సంరక్షకుడిగా, ప్రాథమిక హక్కుల రక్షకుడిగా న్యాయ వ్యవస్థ ఉండాలన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వ్యాఖ్యలు నిజమైనప్పుడే జ్యుడీషియరీపై ప్రజల్లో సడలుతున్న నమ్మకాన్ని పునరుద్ధరించడం సాధ్యమవుతుంది.

## పుచ్చలపల్లికి ఆదాల పరామర్శ



నెల్లూరు (పలనాడు జ్యోతి ) మార్చి 27 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నెల్లూరు రూరల్ మండలం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి తండ్రి పుచ్చలపల్లి ఆదిశేషారెడ్డి ఇటీవల కాలంచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని పెనుబర్తి గ్రామంలో గురువారం జరిగిన ఆదిశేషారెడ్డి ఉత్తరక్రియలకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాల ఆదిశేషారెడ్డి చిత్రపట్టానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆదిశేషారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైస్సార్సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, నాగా శ్రీనివాసులురెడ్డి, కల్లూరు లక్ష్మిరెడ్డి, షేక్ అల్లాబక్షు, బెల్లకొండ వెంకయ్య ఉన్నారు.

## సెంట్రల్ జిఎస్టి అధికారిగా బాడంగి యువకుడు



విజయనగరం:పలనాడు జ్యోతి: బాడంగి గ్రామానికి చెందిన వంగపండు శ్రీనివాసు, తెంటు వెంకట లక్ష్మి దంపతుల మొదటి కుమారుడు అభిలాష్ ఇటీవల జరిగిన కంబైండ్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ లో 390 మార్కులకు గాను 354 మార్కులు సాధించి అల్ ఇండియా ఓబిసి కేటగిరిలో 640 ర్యాంకు సాధించి సెంట్రల్ జిఎస్టి ఆఫీసర్ గా ఎంపికయ్యారు. అభిలాష్ విద్యాభ్యాసం ఐఐటి ఖరగపూర్ లో బీటెక్ మరియు ఎంటెక్ పూర్తి చేశారు. ఇతని తల్లి స్థానిక జడ్పీ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా, తండ్రి బిజినెస్ చేస్తున్నారు.

# మనసులో మాట

## కాలానికి ముందు పయనించిన కవి



"నేను పుస్తకాలతో మనిషి పశుత్వా నికి ఆనకట్టలు కడతానుబీ వాడు పశు త్వంతో మనిషికే ఆనకట్టలు కడ తాడు" (నీరై పారిపోయింది) అన్న గుంటూరు శేషేంద్ర శర్మ ఈ దేశ ప్రజలు గర్వంగా చెప్పుకోదగిన కవి. ఒక అందమైన పోయెం అంటే దానికి ఒక గుండె ఉండాలి, అది కన్నీరు కార్చాలి, క్రోధాగ్నులు పుక్కిలించాలి అని చెప్పిన శేషేంద్ర 1927 అక్టోబర్ 20న నెల్లూరులోని తోటపల్లి గూడూరు గ్రామంలో జన్మించారు. బీఏ చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వంలో డిప్యూటీ మునిసిపల్ కమిషనర్‌గా పనిచేశారు. జర్నలిజం పట్ల మక్కువతో తాపీ ధర్మారావు వద్ద 'జనవాణి'లో ఉద్యోగం చేశారు. కానీ సాహిత్యం ఆయనను వెంటాడటంతో అన్నిటినీ వదిలి కవిత్వాన్ని ప్రేమించడం ప్రారంభించారు. ఆయన కవిత్వంలో ప్రాచీన, ఆధునిక ధోరణులు అందంగా ఇమిడి పోతాయి. ప్రగతి శీలతనూ, ప్రాచీన భారతీయ అలంకార శాస్త్రాల్నీ, మార్క్స్ ఫిలాసఫీనీ ఏక కాలంలో జోడించి ఈ దేశానికి అవసర మైన విలువైన సాహిత్య సిద్ధాంతాన్ని ఆయన 'కవిసేన మేనిఫెస్టో' పేరిట మనకు అందించారు. 'షోడశి–రామాయణ రహస్యాలు' పేరుతో వాల్మీకి సుందర కాండకు అద్భుతమైన తాంత్రిక భాష్యాన్ని అందించిన శేషేంద్ర మేఘదూతానికీ, వాల్మీకి రామాయణానికీ మధ్య ఉన్న సంబంధంపై జర్మనీ ఇండొలాజికల్ యూనివర్సిటీలో అపురూపమైన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. 'ఇద్దరు రుషులు–ఒక కవి' శీర్షికతో వాల్మీకి, వ్యాస, కాళిదాసుల కవిత్వంపై విశిష్టమైన పరిశోధనా వ్యాసాన్ని రాశారు. 'స్వర్ణ హంస' పేరుతో నైషధంపై లోతైన విమర్శ చేశారు. 'నా దేశం– నా ప్రజలు', 'మండే సూర్యుడు', 'గొరిల్లా', 'ఆధునిక మహాభారతం', 'నీరై పారిపోయింది', 'సముద్రం నా పేరు', 'పక్షులు', 'శేష జ్యోత్స్న' పేరిట అద్భుతమైన కావ్యాల్ని ఆయన రచించారు. 'కాలరేఖ' పేరిట సాహితీ వ్యాసాల్నీ వెలువరించారు. దానికే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. నోబెల్ సాహిత్య పురస్కారానికి నామినేట్ అయిన రెండో భారతీయుడు శేషేంద్ర. తెలుగు విశ్వవిద్యాలయం డి.లిట్ ఇవ్వగా... పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 'రాసేందు' బిరుదును ప్రదానం చేసింది. 'కామోత్సవ్' పేరిట ఆయన రాసిన సీరియల్ నవల తెలుగు సాహిత్యంలో సంచలనం సృష్టించింది. 'ఒక్క పువ్వు రంగును చూస్తూ శతాబ్దాలు బ్రతకగలను' అని చెప్పిన శేషేంద్ర కవిత్వాన్ని ఆధునిక, సంప్రదాయ కవులు ఇరువురూ ఇష్టపడ్డారు. చాలాచోట్ల శేషేంద్ర కవిత్వంలో నన్నయ్య తచ్చాడుతారనీ, పెద్దన, శ్రీనాథుడిని ఆయన ఉపాసించినట్లున్నారనీ, విశ్వనాథ, జాషువా, రాయప్రోలు, కృష్ణశాస్త్రి వంటివారి పలుకుబడులు అక్కడక్కడా కనబడుతూ ఉంటాయనీ పుట్టపర్తి ఆయన 'రుతుఘోష'కు రాసిన ముందుమాటలో అన్నారు. "నీది మంచి పద్యమా, లేక ఫ్రెంచి మద్యమా, కవిరేవ విజనాతి, కవిదేవ సుధాగీతి, శ్రీనాథుడి క్రీడల్లో, అల్లసాని వాడల్లో కూడా దొరకని పదచిత్రం" అని శ్రీశ్రీ ప్రశంసించారు. 'నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చిందీ, కన్నుల్లో నీరు తుడిచి కమ్మటి కల ఇచ్చిందీ' అని 'ముత్యాల ముగ్గు' కోసం ఆయన ఒకే ఒకపాట రాసినా అది సినీ సాహితీ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయింది. సంస్కృత భాషా సాహిత్యంతో పాటు తెలుగు సాహిత్యంలో లోతైన పరిజ్ఞానం ఉన్న శేషేంద్ర ఫ్రెంచి కవిత్వం, గ్రీకు విషాదాంత నాటకాలు, మార్క్సిస్ట్ సాహిత్యం క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. కాళిదాసు, భవభూతి, టి.ఎస్. ఇలియట్, వేమన, వాల్మీకి, బొదిలెర్, రేంబో, శ్రీశ్రీ, ప్లేటోల సమన్వయం శేషేంద్ర! "కవికి సామాజిక స్పృహ కావాలి. కానీ వర్తమాన ఆంధ్రకవితా రంగంలో ఈ సామాజిక స్పృహ ఒక నీచస్థాయి నినాద రూపం ధరించి భయంకర సుడిగుండంలా ఏర్పడింది. ఈ నినాదం నుంచి యువకుల్ని రక్షించుకోవలసిన సాహిత్య అవసరం బాధ్యతాయుతమైన సామాజిక స్పృహ ఉన్నవాళ్లం దరి మీదా ఉంది" అన్న మాటలు ఆయన కాలానికి అతీతంగా నిలుస్తాయి. "కళ్ళు తుడుస్తాయి/ కమలాలు వికసిస్తాయి/ వెదిలితే చాలు నీ నామాక్షరాలు పెదవులమీద భ్రమరాల్లా"– అంటూ గజల్స్ కూడా రాసిన శేషేంద్ర కవిత్వంలో ఉర్దూ సాహిత్య పరిమళం గుబాళిస్తూ ఉంటుంది. 'ఎప్పుడు ఆకు రాలి పోతుందో గాలికే తెలియదు' అంటూ 30 మే 2007న శేషేంద్ర రాలిపోయారు. ఆయనకు జ్ఞానపీఠ పురస్కారం లభించకపోవడం ఒక బాధగా మిగిలిపోయింది.



# ఆయుష్

## విటమిన్ 'ఏ' లోపిస్తే అంతే సంగతులు.. ఇవి తిన్నారంటే!




కొందరిలో ఎన్ని చర్యలు తీసుకున్నా, మొటిమలు తగ్గవు. అలాగే గాయాలు త్వరగా మానవు. కొందరు చిన్నారులలో అయితే ఎదుగుదల సరిగా ఉండదు. విటమిన్ ఏ లోపం ఉన్న వారిలో ఈ సమస్యలన్నీ కనిపిస్తాయి. మీ పిల్లలు సరిగా ఎగకపోతున్నా, మీకు అయిన గాయాలు త్వరగా మానకపోతున్నా విటమిన్ ఎ లోపించినట్లు భావించాలి. విటమిన్ ఎ లోపిస్తే ఇంకా ఏమేం సమస్యలు వస్తాయి, దానిని భర్తీ చేయాలంటే తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో తెలుసుకుందాం. కొందరిలో నిత్యం గొంతు, ఛాతీ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. సీజన్‌తో సంబంధం లేకుండా ఈ సమస్య వేధిస్తుంటుంది. దీనికి కూడా విటమిన్ ఏ లోపం కారణమై ఉండొచ్చు. చిన్నారుల్లో విటమిన్ లోపం ఉంటే ఎదుగుదల సరిగ్గా ఉండదు. కాబట్టి చిన్నారుల ఎదుగుదలలో ఆశించిన స్థాయిలో మార్పు కనిపించకపోతే చిన్నపిల్లల వైద్య నిపుణులు సంప్రదించడం ఉత్తమం. విటమిన్ ఏ లోపం ఉన్న వారిలో సంతాన లోపం కూడా ఉండే అవకాశాలు ఉంటాయి. ప్రత్యుత్పత్తి వ్యవస్థ సరిగ్గా పనిచేయాలన్నా విటమిన్ ఎ తగినంత ఉండాలి. కాబట్టి దీర్ఘకాలంగా సంతాన లోపంతో బాధపడేవారిలో ఈ విటమిన్ లోపం ఉండే అవకాశాలు లేకపోలేవు. విటమిన్ ఏ లోపం కారణంగా కంటి సంబంధిత వ్యాధులు వస్తాయని మనందరికీ తెలుసిందే. మరీ ముఖ్యంగా విటమిన్ ఏ లోపం ఎక్కువైతే రే చీకటి వస్తుంది. రాత్రుళ్లు కంటి చూపు సరిగ్గా లేకుంటే విటమిన్ ఏ లోపం ఉందని గుర్తించాలి. కొందరిలో తరుచూ కళ్లు పొడిబారుతుంటాయి. విటమిన్ ఏ లోపం ఉండే వారిలో కనిపించే ప్రధాన లక్షణాల్లో ఇదీ ఒకటి. కాబట్టి ఇలాంటి సమస్య దీర్ఘకాలంగా వేధిస్తుంటే వైద్యులను సంప్రదించాలి. విటమిన్ ఏ లోపం కారణంగా చర్మ సంబంధిత వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా చర్మం పొడి బారుతుంటుంది. దీర్ఘ కాలంగా పొడి చర్మం సమస్య వేధిస్తుంటే విటమిన్ ఏ లోపమని గుర్తించాలి. పైన చెప్పుకున్న లక్షణాలన్నీ విటమిన్ ఏ లోపం వల్లే వచ్చేవే అయినప్పటికీ.. కొన్ని ఇతర అనారోగ్య సమస్యల వల్ల కూడా లక్షణాలు కనిపిస్తుంటాయి. కాబట్టి వీటినే ప్రామాణికంగా తీసుకొని విటమిన్ ఏ లోపమనే నిర్ణయానికి రాకుండా వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

ఇప్పుడు విటమిన్ ఏ పుష్కలంగా లభించే ఆహార పదార్థాలేమిటో చూద్దాం!

క్యారట్లు: విటమిన్ ఏ కి ఉత్తమ ఆహారం క్యారట్లు. క్యారట్ హల్వా అందరికీ ఇష్టమే కానీ, క్యారట్స్ లో ఉన్న పోషకాలు మనకి అందాలంటే మాత్రం పచ్చివి తింటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. లేదా జ్యూస్ తీసుకుని తాగచ్చు. చిలగడ దుంప: చిలగడ దుంప లో కూడా విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. ఇది మంచి చిరుతిండి. దీనిని ఉడకబెట్టి తినేయవచ్చు. లేదంటే, వీటితో ఇతర రకాల పిండివంటలు చేసుకోవచ్చు. సూప్స్, సలాడ్స్ కూడా బాగుంటాయి. తక్కువ మోతాదులో పచ్చివి తిన్నా మంచిదే. ఆకు కూరలు: ఒకప్పుడు ఆకుకూరలు లేని భోజనం ఉండేది కాదు. మీకు గుర్తుంటే చిన్నప్పుడు ముందు ఆకు కూరలే తినమనేవాళ్ళు కూడా. అయితే, ఆకు కూరల్లో ఉండే పోషకాలన్నీ మనకి అందాలంటే వాటిని సరిగ్గా వండాలి. అంటే, ఎంత తక్కువ వండితే అంత ఎక్కువ మంచిది.

గుమ్మడికాయ: తియ్య గుమ్మడికాయ పులుసు తినని వారు ఉండరు. తియ్య గుమ్మడి ఎంత రుచిగా ఉంటుందో అంత ఆరోగ్యకరం కూడా. ఒక్క పులుసే కాదు, తియ్య గుమ్మడి తో సూప్స్, ఫ్రైస్, స్నాక్స్ వంటివి చేసుకోవచ్చు. తియ్యగుమ్మడిలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది.

పాలు: మనందరం చిన్న పిల్లలకి రెగ్యులర్ గా ఒక గ్లాస్ పాలు ఇస్తాం. పాలలో కాల్షియమే కాదు విటమిన్ ఏ కూడా ఉంటుంది. పిల్లలతో పాటూ పెద్ద వాళ్ళు కూడా ఒక గ్లాస్ పాలు తాగడం వల్ల ఎన్నో డిసీజెస్ నించి రక్షింప బడతాం. టొమాటో: టొమాటో మన వంటల్లో నిత్యం ఉండే పదార్థమే. పప్పు, కూర, రసం, పచ్చడి ఎందులోనైనా అందులో కొంచెం టొమాటో ఉంటే వచ్చే రుచే వేరు. పైగా ఇవన్నీ కేవలం టొమాటో తోనే కూడా చేసుకోవచ్చు. విటమిన్ ఏ మాత్రమే కాక టొమాటో లో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవి కాన్సర్ సెల్స్ పెరగకుండా అడ్డుకుంటాయి. ఇందులో ఉండే క్రోమియం బ్లడ్ షుగర్ లెవెల్స్ ని అదుపులో ఉంచుతుంది. విటమిన్ ఎ ను పొందడం కోసం ట్యాబ్లెట్లు, ఇతర సప్లిమెంట్లపై ఆధార పడటం కన్నా, అది మెండుగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం ఉత్తమం.

### టీనేజ్‌లో కాకుండా... యుక్తవయసు దాటాకా మొటిమలు వస్తున్నాయా? అయితే

కొత్తగా యుక్తవయసులోకి ప్రవేశించేటప్పుడు యువతీయువకుల్లో మొటిమలు రావడం చాలా సహజం. కానీ కొద్దిమంది మహిళల్లో ఇవి 25 నుంచి 35 ఏళ్ల వయసులోనూ కనిపిస్తుంటాయి. టీనేజీలోకి వచ్చే యువత ల్లో అప్పుడే ప్రవిస్తున్న కొత్త హార్మోన్లు మొటి మలకు కారణం కాగా... యుక్తవయసు దాటినవారిలో కొంతమేర హార్మోన్‌ల ప్రభావంతోపాటు ప్రీ–మెనుస్ట్రువల్ సిండ్రోమ్ సమస్యల కారణంగా కూడా మొటిమలు రావచ్చు. అంతేగాక... లుక్స్ గురించి టీనేజీలో పట్టించుకు న్నట్లుగా కాకుండా... కొంత స్వేచ్ఛ తీసుకుని ఎక్కువగా ఆయిల్ ఫుడ్స్, ఫ్యాట్ ఫుడ్స్ వంటివి తినే ఆహారపు అలవాట్లు కూడా ఈ సమస్యకు ఒక కారణం కావచ్చు. మొటిమల వల్ల పెద్దవయసులో ఏర్పడే మచ్చలు టీనేజీ సమయంలో కంటే కాస్త ఎక్కువకాలం ముఖంపై ఉండిపోవచ్చు. అది కొద్దివారాలు మొదలుకొని... కొన్ని నెలల వరకూ ఉండిపోవచ్చు. వీటి బాధ నుంచి విముక్తం కావడం కోసం తీవ్రతను బట్టి చికిత్స ఉంటుంది. చాలా తక్కువ తీవ్రతతో (మైల్డ్‌గా) ఉన్న మొటిమలకు పైపూతగా వాడే మందులు, శాల్సిలిక్ యాసిడ్, గ్లైకోలిక్ యాసిడ్ వంటి క్లెన్సర్స్ వాడాల్సి ఉంటుంది. మొటిమలు ఇంకాస్త తీవ్రంగా వస్తున్నవారు రెటినాయిడ్స్ వంటి




## పచ్చిమామిడి తురుముతో మ్యాంగో వడ.. తయారీ ఇలా!



పచ్చిమామిడి తురుము, మినప్పిండితో రుచికరమైన మ్యాంగో వడ ఇలా ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోండి.

మ్యాంగో వడ తయారీకి కావలసినవి: పచ్చి మామిడి తురుము – 1 కప్పు మినప్పిండి– రెండున్నర కప్పులు క్యారెట్ తురుము – పావు కప్పు శనగపప్పు – 2 టేబుల్ స్పూన్లు పెరుగు– పావు కప్పు కారం, గరం మసాలా, చాట్ మసాలా – 1 టేబుల్ స్పూన్ చొప్పున ఉల్లిపాయ ముక్కలు–1 టీ స్పూన్ పచ్చిమిర్చి ముక్కలు– కొద్దిగా జీలకర్ర, వాము, నువ్వులు– కొద్దికొద్దిగా ఉప్పు – తగినంత, నూనె –డీప్ ఫ్రైకి పరిపడా

తయారీ: ముందుగా ఒక పాత్రలో.. మినప్పిండి, పచ్చి మామిడి తురుము, క్యారెట్ తురుము పెరుగు, కారం, గరం మసాలా, చాట్ మసాలా, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, జీలకర్ర, వాము, నువ్వులు వేసుకోవాలి తర్వాత తగినంత ఉప్పు కలుపుకుని.. అవసరం అనిపిస్తే కొద్దిగా నీళ్లు పోసుకుంటూ కలుపుకోవాలి. ఆ మిశ్రమాన్ని కాగుతున్న నూనెలో వడల్లా వేసుకుని వేయించాలి. వాటిని సాస్‌లో లేదా చట్నీతో తినొచ్చు లేదా పెరుగులో నాబెట్టుకుని ఆవడల్లా తిన్నా బాగుంటాయి.

## చామదుంపతో.. నోరూరించే కచ్లు చాట్ తయారీ ఇలా!

చామ దుంపతో తయారు చేసే కశ్మీరీ వంటకం కచ్లు చాట్ ఇలా ఈజీగా తయారు చేసుకోండి.

కావలసినవి: చామ దుంపలు – కేజీ ఉప్పు–రుచికి సరిపడా చింతపండు– అరకప్పు వాము – టీస్పూను ఆమ్‌చూర్ పొడి – టీస్పూను బ్లాక్ సాల్ట్ – టీస్పూను కారం –టీస్పూను పచ్చిమిర్చి – ఐదు (మెత్తగా దంచాలి), నిమ్మకాయ – ఒకటి.

తయారీ.. చామదుంపలను శుభ్రంగా కడిగి కుకర్‌గిన్నెలో వేసి, టీస్పూను ఉప్పు, ఏడుకప్పులు నీళ్లుపోసి మూడు విజిల్స్ రానివ్వాలి మరీ ఎక్కువగా ఉడికించకూడదు. చింతపండుని శుభ్రంగా కడిగి కప్పు వేడినీటిలో నానబెట్టాలి. నానిన చింతపండుని బాగా పిసికి గుజ్జుని వేరుచేసి రసాన్ని విడిగా తీసుకోవాలి. ఇప్పుడు ఉడికిన చామదుంపల తొక్కతీసి చిన్న ముక్కలుగా తరిగి ఒక గిన్నెలో వేయాలి.

# అంతర్యామి

## చీమలు కూడా తిరగబడతాయి.. తస్మాత్ జాగ్రత్త





ప్రతి జీవికీ తగినంత శారీరక బలం ఉంటుంది. తనను తాను రక్షించుకోవడానికీ, తన అవసరాలు తీర్చుకోవడానికీ అది చాలా అవసరం. కానీ అది గర్వంగా మారకూడదు. తనకంటే బలం తక్కువ ఉన్న వాటిపట్ల చులకన దృష్టి ఉండకూడదు. ఉంటే ? 'బలవంతుడ నాకేమని పలువురితో నిగ్రహించి పలుకుట మేలా, బలవంతమైన సర్పము చలిచీమల చేతచిక్కి చావదే సుమతీ! అని బద్దెన క్లుప్తంగానే అయినా బలవర్ధకమైన సందేశాన్ని ఇచ్చాడు. నల్లచీమల్లో చలిచీమలని ఉంటాయి. అవి ఎక్కువగా తేనెపట్టు పట్టినట్లు పట్టేస్తుంటాయి. అవి ఎక్కడున్నాయో అక్కడ ఒక రకమైన వాసన వస్తుంటుంది. అవి ఒంటిమీదకు చాలా త్వరగా ఎక్కేస్తాయి. సర్వసాధారణంగా కుట్టవు. లోకంలో చాలా బలహీనంగా పైకి కనపడే ప్రాణుల్లో అదొకటి. కానీ అది చాలా చిన్న ప్రాణే కదా అని దానికి పౌరుషం వచ్చేటట్లు ప్రవర్తించారనుకోండి... అవన్నీ కలిసి ఎంత బలమైన ప్రాణినయినా చంపేస్తాయి. పాముని చూసి భయపడని ప్రాణి ఏముంటుంది. అలాంటి పాముని కూడా మామూలుగా ఈ చలి చీమలు ఏమీ చేయవు. కానీ వాటి ప్రాణానికి పామునుంచి ప్రమాదం ఎదురయినప్పుడు అవన్నీ కలిసి మూకుమ్మడిగా ప్రాణాలకు తెగించి దాని పనిపడతాయి. అంత ప్రమాదకరమైన పాముకూడా కొన్ని వేల చీమల చేతిలో చిక్కి ఎక్కడికక్కడ అవి కుడుతున్నప్పుడు వాటి చేతిలో దయనీయంగా చచ్చిపోక తప్పని పరిస్థితి. గడ్డి పరక కూడా వృక్షజాతుల్లో అల్పమైనది. అవి ఎక్కువ మొత్తంలో కలిస్తే బలిష్ఠమైన ఏనుగును కూడా కట్టిపడేస్తాయి. రావణాసురుడు గొప్ప తపస్సు చేసాడు. చతుర్ముఖ బ్రహ్మగారు ప్రత్యక్షమయ్యారు. నీకేం కావాలని అడిగారు. 'నాకు గంధర్వుల చేతిలో, దేవతల చేతిలో, నాగుల చేతిలో...." అంటూ పెద్ద జాబితా చదివి వీళ్ళెవరి చేతిలో నాకు మరణం ఉండకుండా వరం కావాలన్నాడు. 'తృణ భూతాహితే ప్రాణినో మానుషోదయః'.. అనుకున్నాడు. మనుషులు గడ్డిపరకతో సమానం. వాళ్ల పేరెత్తి వాళ్ళ చేతిలో మరణించకూడదని వరం కూడా అడగనా... అనుకున్నాడు. మనిషిని అంత తక్కువగా జమకట్టాడు.. నరుల ఊసే ఎత్తనివాడు, వానరుల ఊసు అసలు ఎత్తలేదు. చివరకు ఏమయింది... పదహారణాల మానవుడు శ్రీరామచంద్రమూర్తి వానరులను కూడా వెంటపెట్టుకుని మరీ వచ్చాడు. తరువాత ఏమయిందో తెలిసిందే కదా... నిష్కారణంగా వదరి గర్వంతో మరొకరిని తక్కువ చేసి, చులకన చేసి ప్రవర్తించడంవల్ల వచ్చిన ఉపద్రవం అది. కాబట్టి నోటిని, మనసును అదుపులో పెట్టుకోవాలి. నువ్వెంత బలవంతుడవయినా, ఎంత విద్వాంసుడవయినా, ఎంత పెద్ద పదవిలో ఉన్నా... అదే పనిగా నా అంతవాడిని నేను అని భావిస్తూ అందరినీ నిందిస్తూ, నిరసిస్తూ వాడెంత, వీడెంత అని తక్కువ చేసి చూడడం అలవాటు చేసుకుంటే పరిణామాలు ఇలానే ఉంటాయి. వినయ విధేయతలతో ఉండు, నీకంటే పైవారినే కాదు, కింద వారినీ, తక్కువ స్థాయిలో ఉన్నవారినీ, బాధితులను.. అల్పులనే దష్టితో చూడకుండా అందరిపట్ల దయాదాక్షిణ్యాలతో, గౌరవ మర్యాదలతో ప్రవర్తించడం చిన్నప్పటినుంచే అలవాటు కావాలి. పెద్దలు కూడా ఇటువంటి నీతి శతకాలను పిల్లల చేత చదివిస్తూ సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మెలగడానికి అవసరమైన శిక్షణ ఇవ్వాలి. అప్పుడు బద్దెన వంటి పెద్దల తపనకు ప్రయోజనం లభించినట్లవుతుంది.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# ఈదరపల్లి జనకళ్యాణ్ టి ఐ ఆఫీస్ నందు కమ్యూనిటీ కీ స్టేక్ హెూల్డర్స్ తో అడ్వకేసీ మీటింగ్





అమలాపురంపలనాడు జ్యోతి మార్చి 27 :ఈదరపల్లి జనకల్యాణ్ టి ఐ ఆఫీస్ నందు ఏ పి శాక్స్ టి ఐ ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ లో భాగంగా కమ్యూనిటీ కీ స్టేక్ హెూల్డర్స్ తో అడ్వకేసీ మీటింగ్ ను ఈదరపల్లి నందు ఉన్న జనకల్యాణ్ టి ఐ ఆఫీస్ నందు టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ జి శ్రీను సమక్షంలో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశమునకు కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 మండలాలనుండి కమ్యూనిటీ లీడర్స్, నెట్వర్క్ ఆపరేటర్స్ ఈ సమావేశంలో పాల్గొనటం జరిగింది..ముఖ్యంగా ఈ సమావేశము 2030 ఎండ్ హెచ్ ఐ విలక్షయాలను చేరుకోవటానికి లో భాగంగా కమ్యూనిటీ తో డైరెక్ట్ గా ఇండైరెక్ట్ గా క్షేత్ర స్థాయిలో ఇన్వాల్వె అయినా ముఖ్య వక్తులతో టి ఐపరంగా చేస్తున్న హెచ్ఐ వి ప్రీవెన్షన్ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సంస్థ పరంగా కమ్యూనిటీ కి అధించుచున్న కార్యక్రమాలు గురించి వివరించటం తో పాటు కమ్యూనిటీ ని హెచ్ ఐ నివారణ కార్యక్రమాలు అందించటంలో కమ్యూనిటీ కు స్టేక్ హెూల్డర్స్ సపోర్ట్ భాగస్వామ్యం ను ప్రోగ్రాము కు ఎందుకు అవసరం అన్నా అంశాలను గురించి విపులంగా చర్చించటానికి ఈ సమావేశమును ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈ సమావేశమును ఉద్దేశించి ప్రాజెక్ట్ మేనేజర్ డిస్కస్ చెయ్యటం జరిగింది. ఈ కమ్యూనిటీ అడ్వకేసీ సమావేశమునుడాక్టర్ బి ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అదనపు జిల్లా వైద్యాధికారి ఆదేశాలమేరకు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములోజనకల్యాణ్ ఫీల్డ్ స్టాఫ్ కమ్యూనిటీ లీడర్స్ నెట్వర్క్ ఆపరేటర్స్ మొత్తం 50 మందికోనసీమజిల్లా 16 మండలాల నుండి పాల్గొనటం జరిగింది.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి (మార్చ్ 27)పల్నాడు జ్యోతి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణ పనులు, పారిశుధ్య కార్మికుల సమస్యలు, వీధి దీపాలు వంటి అంశాల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోనే పెద్ద నియోజకవర్గమని ,అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతమని ,ముంబాయి జాతీయ రహదరికి ఇరువైపులా ఉన్న భాగం ఒక వైపు రోడ్లు పూర్తి స్థాయిలో అయినవి అని, సీఎం రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ప్రాంతంలో రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేసారని,. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముంబాయి జాతీయ రహదారికి మరో వైపు గల రోడ్లకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఉషముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు, జె ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం ,నిజపేట్ రోడ్డు, గంగారాం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ అపార్టుమెంట్ వరకు నిర్మిచే లింక్ రోడ్డు వంటి రోడ్ల అభివృద్ధి చేయాలని, చాలా కాలం నుండి పెండింగ్ లోఉన్నాయి అని, అత్యధిక జనవాసం కలిగి అత్యధిక ట్రాఫిక్ కూడిన ప్రాంతాలు కావున ఈ పెండింగ్ రోడ్ల పైన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా చేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమం మరియు వారి సమస్యలను పరిష్కరించాలని, 30 – 40 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది అని ఒక సర్కిల్ లో 550 మంది కార్మికులు ఉంటే 200 నుండి 250 మాత్రమే పనిచేస్తున్నారు అని, అన్ని ప్రాంతాలు విస్తరించి ఉన్నాయి. శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్పల్లి సర్కిల్ లలో ఎక్కడ 50 శాతం మించి పనిచేస్తాలేరు అని, గతంలో రిటైర్మెంట్ అయినవారు చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి జోనల్ స్థాయిలో అపాయింట్మెంట్ ఇచ్చేవారు. కానీ ఆ పరిస్తితులు ఇప్పుడు లేవు అని 2-3 సంవత్సరాల నుండి ఆగిపోవడం జరిగినది.



ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అపాయింట్మెంట్ చేసి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని, పరిశుభ్రత తో కూడిన మంచి ప్రాంతాలుగా తిర్చిదిద్దే కార్యక్రమంలో బాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. గత రెండు సంవత్సరాలు గా వ్యవస్థ ను మనం ప్రారంభించుకున్నాం అని బాగా పనిచేస్తుంది అని, కానీ రిపైర్ చేసే నాధుడే లేడు అని ,గతంలో సీఎం 20 కోట్ల రూపాయల నిధులు కేటాయించి కొత్త విధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగినది అని దీని ద్వారా కొంత వ్యవస్థ మెరుగైనది అని , వేల కోట్ల రూపాయలతో ఎల్ ఈ డి వ్యవస్థను ఏర్పాటు చేస్తే విధి దీపాలు పాడావుతే బాగు చేసే విధానం లేకుండ పోయింది అని, బాగు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసి విధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని, ఎలాక్ట్రిసిటీ బోర్డ్ నుండి జిహెచ్ఎంసి కి అధికారులు బదిలీ పై వస్తున్నారు. ఎస్ఈ డిఈ లెవల్ లో వస్తున్నారు. కానీ ఏఈ లెవల్ లో ఒక్క అధికారి లేకుండా పోయారు అని ఈ వ్యవస్థను పూర్తిగా మూసివేసే పరిస్థితి వచ్చింది అని , అన్ని ప్రాంతాలు చీకటి మయం అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వీధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని గాంధీ తెలియచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడిన వివిధ అంశాలను నోట్ చేసుకున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

# నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం





పలనాడు జ్యోతి మార్చి 27: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన గురువారం సమావేశం వాడి వేడిగా జరిగింది. సమావేశం ప్రారంభంలో వైస్ చైర్ పర్సన్ రెడ్డి హేమ సుందరి మాట్లాడుతూ తన వార్డులో షెడ్డు నిర్మించుకుంటే అక్రమ కట్టడాలని ఆపాలని టౌన్ ప్లానింగ్ అధికారి బి రాజేష్ బాబు నోటీసులు జారీ చేసి ఉన్నారు. అయితే కౌన్సిలర్ అని చూడకుండా ఏక వచనంతో తమ మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడుతూ కించపరుస్తున్నారని,కౌన్సిలర్ అంటే గౌరవం లేదా అని, ఆడియో వీడియో సాక్షాలతో సమావేశం ముందు ఉంచారు. దానికి కమిషనర్ మాట్లాడుతూ ఆయన తరపున తాను క్షమాపణ అడుగుతున్నానని కోరారు. చైర్ పర్సన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు వార్డులలోకి వెళ్ళినప్పుడు తనకు గాని, కౌన్సిలర్స్ కి గాని తెలియజేయడం లేదని, మహిళా ప్రజా ప్రతినిధి ఇంటి వద్దకు వెళ్ళినప్పుడు ఏదైనా మూమెంట్ రిజిస్టర్ మెయిన్టింగ్ చేశారా అని ప్రశ్నించారు. దానికి అధికారులు మౌనం వహించారు. టౌన్ ప్లానింగ్ అధికారి నియోజకవర్గంలోని పల్లంకురు గ్రామస్తుడు కాబట్టి లోకల్ అనే ధైర్యంతో మాట్లాడుతున్నారని పలువురు గుసగుసలాడుకున్నారు. మరో వైసీపీ కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమ కట్టడాలు నడిమి లంక నుండి మహిపాల చెరువు వరకు ఉన్నాయని వాటిని కూల్చి వేస్తారా?అని ప్రశ్నించారు. అధికారులకు ప్రజాప్రతి నిధులు అవసరం సంతకాల వరకేనని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ మాట్లాడుతూ హైవే పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీధి వీధిలైట్లు వెలగడం లేదని సమస్యలు చెబుదామంటే హైవే అధికారులు సమావేశం నకు రావడం లేదని ప్రశ్నించారు. మెప్మా ఆధ్వర్యంలో కొందరు ఆర్పీలు లోన్ ఇప్పించే వారి వద్ద నుండి 1500 రూపాయలు నగదు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. మరో కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ విష్ణాలయం వద్ద రద్దీ ఎక్కువగా ఉండటం, ట్రాఫిక్ జామ్ కావడం జరుగుతుందని. అందువల్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సగం వరకే ప్రభుత్వం లీజ్ కు ఇస్తే, ఆర్టీసీ బస్సు ను తిప్పుకోవడానికి లోపలికి అనుమతించడం గానీ, రోడ్డుపై తిరగానీయకుండా పంపించి వేస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. ట్యాక్స్ లలో ప్రతిభ కనబరిచిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేముల భాస్కర్ ని కౌన్సిలర్లు కమిషనర్ సిబ్బంది ఆయనను సత్కరించారు .రాబోయే రోజుల్లో రోజులలో స్థానిక ఎమ్మెల్యే సుబ్బరాజు సలహా మేరకు మూడున్నర ఎకరాలు మంచినీటి ట్యాంకులు ఏర్పాటుకు ఏ ఐ ఐ బి స్కీం కింద సైట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డిఓ హామీ ఇచ్చారని కమిషనర్ రవి వర్మ తెలిపారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపేట నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైన విళ్ల మారుతీని అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు

పలనాడు జ్యోతి మార్చి 27: కొత్తపేట గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన విళ్ల మారుతీ ప్రసాద్ ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. పాలక మండలి సభ్యులంతా కలిసికట్టుగా పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. అభివృద్ధి కూడా గ్రామంలో పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, బండారు బుల్లితాత,మిదే ఆదినారాయణ,ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గం మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో 'పాప్ కార్న్' అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె.చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు 'బింబిసార'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది. నటిని అవుతానని అనుకోలేదని అనుకోకుండా అవకాశం రావడంతో సినిమాలు చేశానని చెప్పుకొచ్చిన సంయుక్త.. మలయాళంలో తాను చేసిన సినిమాలు మంచి గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపింది. అలాగే తెలుగులో తొలి అవకాశం 'బింబిసార'లోనే వచ్చినా.. 'భీమ్లా నాయక్' మొదట విడుదలైందని వివరించింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో ఓ సినిమా ధనుష్ తో 'సార్' మలయాళంలో ఓ పెద్ద సినిమా చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

# ఐటం పాటల్లో శ్రీలీల.. కిసిక్ బ్యూటీ కండీషన్ అప్లై!



కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. ఎంతో మంది భామలున్నా ఆ ఛాన్స్ సుకుమార్ కేవలం శ్రీలకు మాత్రమే ఇచ్చాడు. అమ్మడు కూడా ఆ నమ్మకాన్ని అంతే నిలబెట్టుకుంది. మాస్ అప్పిరియన్స్ తో కుర్రాకారు హృదయాలు దోచేసింది. కిసిక్ లాంటి పాటలు చేయాలంటే? అది శ్రీలీలతో మాత్రమే సాధ్యమవుతుందని ఒక్క పాటతోనే పాన్ ఇండియాకి చాటి చెప్పింది. పుష్ప-2 తో అంతటి సంచలనాన్ని నమోదు చేసింది. అయితే ఆ పాట తర్వాత చాలా మంది తనని ఐటం పాటల్లో నటించమని అడిగారుట. అడిగినంత పారితోషికం చెల్లించడానికి రెడీగా ఉన్నారంది శ్రీలీల. తాను ఎస్ చెప్పాలే గానీ కోట్ల రూపాయలు తన అకౌంట్ లో జమ అవుతాయని తెలిపింది. కానీ వచ్చిన చాలా అవకాశాలు ఇష్టం లేక వదులుకున్నానంది. కేవలం కొన్ని సినిమాల్లో మాత్రమే అలాంటి పాటల్లో నర్తిస్తానని...డబ్బులిస్తారని ఏ సినిమా పడితే ఆ సినిమాలో అలాంటి పాటల్లో నటించనని తెగేసి చెప్పిందిట. ఐటం పాటల్లో నటించిన తనకంటూ కొన్ని కండీషన్లు ఉన్నాయని...

వాటికి లోబడే పని చేస్తాననని తెలిపింది. జాతీయ స్థాయి చిత్రాల్లో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. అలాంటి సినిమా అవకాశాలు వస్తే వదులుకోనని తెలిపింది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు అమ్మాయిగా తనని గుర్తిస్తున్నారంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినంత మాత్రాన తెలుగు సినిమాలకు దూరమవుతానని అనుకోవద్దు. తన మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకేనని తెలిపింది. తెలుగులో పాటు ఇతర భాషల అవకాశాల్ని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందు కెళ్తానని స్పష్టం చేసింది.

# 'ఛావా' కారణంగా నాగ్‌పూర్ అల్లర్లు.. టెన్షన్‌లో నటి!

ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్న బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఇండస్ట్రీలో పలు అంశాలపై నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిప్రాయం చెబుతున్నారు. వీటిలో కొన్ని వివాదాల్ని కూడా మోసుకొస్తున్నాయి. ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. వీటిలో నాగ్‌పూర్ అల్లర్లకు 'ఛావా' సినిమానే కారణం అని ఒక ట్వీట్ లో పేర్కొనగా, మరొక ట్వీట్‌లో నటుడు కునాల్ కమ్రాను ప్రశంసిస్తూ, ఏక్‌నాథ్ షిండే కి వ్యతిరేకంగా ట్వీట్ చేయడం హాట్ టాపిగ్గా మారింది. స్వరా పోస్ట్‌లలో ఒకదానిలో "ఛావా చిత్రం రెచ్చగొట్టేది. విక్కీ కౌశల్ – నిర్మాతలు నాగ్‌పూర్ అల్లర్లకు బాధ్యులు. ఈ చిత్రాన్ని భారతదేశం అంతటా నిషేధించాలి" అని రాశారు. అదే సమయంలో రెండవ ట్వీట్‌లో "కునాల్ కమ్రా కామెడీ షో ఒక కళ" అని రాశారు. షిండే మద్దతుదారులే ఈ విధ్వంసానికి బాధ్యులు! అని కూడా ట్వీట్ లో రాసారు. ఈ రెండు ట్వీట్లు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇవి ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే నెటిజనుల నుంచి ఊహించని విమర్శలు ఎదురవ్వడంతో స్వరా తాజాగా దీనిపై స్పందించారు. ఈ ట్వీట్‌లను తాను చేయలేదని, ఇవన్నీ నకిలీ ట్వీట్లు అని పేర్కొన్నారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోండి అని కూడా స్వరా అభ్యర్థించారు ఫేక్ పోస్ట్‌లకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్‌లను స్వరా షేర్ చేసారు. మూర?పు రైటిస్టులు మళ్ళీ వారు చేయగలిగినది చేయడం ప్రారంభించారు




# మాళవిక అందం పాల మీగడ సొగసు!



నటి కం మోడల్ మాళవిక శర్మ టాలీవుడ్ లో పెద్ద కెరీర్ ని ఆశిస్తున్న సంగతి తెలిసిందే. కానీ కాంపిటీషన్ లో రయ్ మని దూసుకెళ్లడానికి చాలా సమయం పడుతుందని అర్థం చేసుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పట్టా పొంది లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు నటనను వాణిజ్య ప్రకటనల రంగాన్ని విడిచిపెట్టడం లేదు. సోషల్ మీడియాల్లోనూ చాలా యాక్టివ్ గా ఉండే మాళవిక శర్మ తరచూ తన ఫోటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)